VISALAANDHRA VIJAYAWADA PHONE No. 376

700926

4 పేజీలు 7 నయాపైసలు రిజిస్టర్డు నెం A 203

విశాలాంధ్ర

సంపుటి 11] విజయవాడ • 11 సెప్టెంబరు 1961 సోమవారం • [సంచిక 258

సూరంపల్లికి శ్రీ సుందరయ్య హఠాహఠి ప్రయాణం

హైద్రాబాద్, సెప్టెంబరు 10

సూరంపల్లి దారుణ ఘటనను పురస్కరించుకొని ప్రదేశ్ శాసనసభ ప్రతిపక్ష నాయకుడూ, రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘ ఉపాధ్యక్షుడూ శ్రీ సుందరయ్య నేటి రాత్రి గ్రాండ్‌ట్రంకు ఎక్స్‌ప్రెస్‌లో బయల్దేరి విజయవాడకు వస్తున్నారు ఆయన, వెంటనే సూరంపల్లి వెళ్తారు (వి వి.)

'విశాలాంధ్ర' పత్రిక చందా వివరాలు

	ఏజంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరం	28 00	30 00
ఆరు మాసాలు	14 00	15 00
మూడు మాసాలు	7 00	7 75
ఒక మాసం	2 40	2 60

సూరంపల్లి గ్రామంలో మొఖాసాదార్ల కాల్పులకు ముగ్గురిబలి

మరో ఆరుగురికి గాయాలు; పేదరైతులనుబంజర్లనుండి వెళ్ళగొట్టేందుకుజరిపిన హోరం

అణ్వస్త్ర పరీక్షలు :

బ్రిటన్, అమెరికాల సూచనకు సోవియట్ రష్యాసమాధానం

మాస్కో, సెప్టెంబరు 9

వాతావరణంలో అణ్వస్త్ర పరీక్షలు జరపడం నిలిపివేయాలని అమెరికా, బ్రిటన్లు సంయుక్తంగా చేసిన ప్రతిపాదనను నిరాకరిస్తూ నేడు సోవియట్ యూనియన్ ప్రకటించింది.

సోవియట్ విదేశాంగమంత్రిత్వశాఖ కార్యాలయంలో నేడు ఒక సోవియట్ ఉపవిదేశాంగ మంత్రి బ్రిటిషు, అమెరికన్ రాయబారులను పిలిపించి వారికి యీ నిరాకరణ పత్రాలను అందజేశారు.

త్వరలో నే పిటిని ప్రకటించనున్నారు.

వాతావరణంలో అణ్వస్త్ర పరీక్షలను కొంతకాలే నిషేధించాలని గత ఆదివారం నాడు అమెరికా అధ్యక్షుడు, బ్రిటిష్ ప్రధాని ప్రతిపాదించారు.

రష్యా అంగీకరించేటి లేని దీ నేటికి తేల్చాలని వారు కాలనిర్ణయం చేశారు.

నేటి కాలంలో అత్యంత ప్రధానమైన నిరాయుధీకరణ సమస్యను పరిష్కరించడంలోనూ బ్రిటన్, అమెరికా ప్రభుత్వాలు కలిసిరావాలని సోవియట్ ప్రధాని క్రుశ్చేవ్ నేడొకపిలుపు ఇచ్చారని "టాస్" ప్రకటించింది.

అధ్యక్షుడు కెన్నెడీ, ప్రధాని మాక్మిలన్‌లు గాలిలో అణ్వస్త్ర పరీక్షలను నిషేధించాలని చేసిన సూచనకు సమాధానమిస్తూ క్రుశ్చేవ్ వైవిధ్యముగా ప్రతిపాదించారు.

తమ ప్రతిపాదనలు సోవియట్ యూనియన్ అంగీకరించేటట్లుంటే తమకు అభ్యంతరం లేదనీ అమెరికా బ్రిటన్లు అనుకొని వుండవని క్రుశ్చేవ్ నిన్న భారత సోవియట్ మైత్రీసభలో మాట్లాడుతూ అన్నవిషయం పాతకు విదితమే.

సభలో ప్రధాని నెహ్రూ కూడా వున్నారు.

క్రుశ్చేవ్ యిలా అన్నారు :

"పాశ్చాత్యదేశాల ప్రతిపాదన సోవియట్ యూనియన్‌కన్న తమకు ఎక్కువ సైనిక సమాచారాలు కల్పించడానికి ఉద్దేశింపబడ్డది. ఉత్తర అట్లాంటిక్ కూటమిలోనున్న భూగర్భ అణుపరీక్షలు, ఫ్రాన్స్ అణుపరీక్షలు ఒకవైపు కొనసాగుతుండగా ఆకాశంలో అణుపరీక్షల్ని మాత్రమే నిషేధించాలనేది ప్రతిపాదన తాత్పర్యం."

క్రుశ్చేవ్ ఇలా ఉద్ఘాటించారు:

"అణుయుద్ధం రాకుండా సమాలోచనే నిరోధించడానికి వీలుగా జర్మనీ శాంతిసంధి సమస్యను చిత్తశుద్ధితో పాశ్చాత్యదేశాలు పరిశీలన చేయాలి. జర్మనీతో శాంతిసంధి జరిగిన తదనంతర ప్రపంచమంతా మామూలు పరిస్థితికి వస్తుంది. ఇక ఆపైన అణుపరీక్షలూ వుండవు; అణుబాంబులతో బెదిరించడమూ ఉండదు.

సోవియట్ యూనియన్ తదితర సోషలిస్టుదేశాలకు తేని సైనిక సమాయాలు ఏ విధంగానైనా సాధించాలనే జాంఛ మాత్రమిలన్, కెన్నెడీల పంపిన లేఖలోని ప్రతి పంక్తిలోనూ వ్యక్తమవుతూవుంది.

ప్రపంచ వ్యాప్త నిరాయుధీకరణ సమస్యనుండి అణు పరీక్షల సమస్యను వేరుపరచడానికి సోవియట్ అంగీకరింపజాలదు."

ఖైదీలను చంపిన జైలు అధికారులు

అంబాలా, సెప్టెంబరు 9

అంబాలా సెంట్రల్ జైలులోని ఇద్దరు పైదీలమృతికి జైలు అధికారులే కారణమని స్థానిక మేజిస్ట్రేటుతీర్పు చెప్పారు.

ఖైదీలు ఒకరినొకరు కొట్టుకొని చనిపోయారని జైలు అధికారులు లోగడ ప్రకటించారు.

ఘోరవిమాన ప్రమాదం

82 మంది మరణం

హోన్నక్ (బెర్లిన్ రిపబ్లిక్) సెప్టెంబర్ 10

డసిల్డార్ఫ్ నుండి చికాగో వెళ్తూన్న విమాన మొకటి ఇక్కడ కూలిపోగా, అందులో ప్రయాణిస్తున్న 82 మంది చనిపోయారు

అణుబాంబు ప్రేలుడు తట్టుకొనే టాంకులు

మాస్కో, సెప్టెంబరు 9

అణుబాంబుల ప్రేలుడువల్ల కలిగే ఒత్తిడిని తట్టుకోగల ఆధునిక టాంకు దళాలు సోవియట్ యూనియన్ కన్నట్లు సోవియట్ టాంకులాలా ఆఫీసరు కర్నల్ జనరల్ విక్టర్‌టిమోఫ్ ఎలిచ్ ఒబుఖోవ్ నేడు మాస్కో రేడియోలో మాట్లాడుతూ అన్నారు.

టాంకు దళాల అధిపతి మార్షల్ లోట్రిస్టోవ్ ప్రభుత్వ వార్తా పత్రిక ఇజ్వెస్తీయాలో ఒక వ్యాసం వ్రాస్తూ, రాకెట్, అణుబాంబుల ప్రయోగం వల్ల కలిగే ఫలితాలను ఉపయోగించుకొని ముందుకు దూసుకొని పోగల ఆధునిక టాంకులున్నవని అన్నారు.

లాంఛనంగా గౌలార్ట్ పదవీ స్వీకారం

బ్రసీలియా, సెప్టెంబరు 9

గౌలార్ట్ నేడుకూడా లాంఛనప్రాయంగా బ్రెజిల్ అధ్యక్షులు పదవీ స్వీకారంచేశారు. మంత్రిమండలికి వాస్తవాధికారులను సంక్రమింపజేసే బ్రెజిల్ నూతన పార్లమెంటరీ పద్ధతిని తాత్కాలికపరుస్తానని గౌలార్ట్ అన్నారు.

కాశ్మీర్ విషయంలో పాకిస్తాను కక్షలను ఎదుర్కోవాలని భారత యువ కాశ్మీర్ సంఘటన అధ్యక్షుడు యువకులకు విజ్ఞప్తి చేశారు.

అనంతపురం జిల్లాలో దుర్భర క్షామ పరిస్థితులు

కరువునివారణ చర్యలు తీసుకోవలసిందిగా రెవెన్యూబోర్డు సభ్యునివద్దకు పదివేలమంది ప్రజల యాత్రలు

గుంతకల్లు, సెప్టెంబరు 9

అనంతపురంజిల్లా ఉరవకొండ నేటి తాలూకాలోని వివిధ గ్రామాలకు చెందిన సుమారు 10 వేలమంది వ్యవసాయ కార్మికులు, రైతులు నిన్న పెద్దయెత్తున యాత్రలు జరిపి ప్రభుత్వం వెంటనే కరువు నివారణచర్యలు తీసుకోవాలని కోరారు.

రెవెన్యూబోర్డు సభ్యుడు శ్రీ ఎం. టి. రాజా ఈ ప్రాంతంలో కరువు పరిస్థితుల పరిశీలనకు పర్యటిస్తున్న సందర్భంలో ఈ కరువు యాత్రలు జరిగాయి.

కొనకొండ్ల, సూళపాళ్యం, కబ్బరూరు, గంజికుంట, తట్రకల్ రాగులపాడు, కిడదులకుంట, బ్యాపలి, ఉరవకొండ, ముక్కొరు, పూపిడి, అమిద్యాల రాళ్లు, కరువుకుంట్ల గ్రామాలకు చెందిన వ్యవసాయ కార్మికులు, రైతులు తమతమ గ్రామాలలోని దుర్భరక్షామ పరిస్థితులను రెవెన్యూ బోర్డు సభ్యునికి తెలియజేశారు. వెంటనే కరువు నివారణ చర్యలు ప్రారంభించకపోతేనిరాహార దీక్షలు మొదలౌతాయాలు సమర్పించారు.

కేసరపల్లి బంజరు సాగుదార్లపై 144 వ సెక్షన్

గన్నవరం, సెప్టెంబరు 9

కేసరపల్లి బంజరు సాగుదార్లపై మార్టాక్టూర్ జమీందార్ వుద్యోగులు సృష్టించిన దౌర్జన్యాలపై ఆధారపడి 144 వ సెక్షన్ ప్రయోగించినందుకు నిరసిస్తూ వారి న్యాయమైన హక్కులను కాపాడుటకు ప్రజలను సమీకరించాలని గన్నవరం జిల్లా కమ్యూనిస్టు కమిటీ తీర్మానించింది.

చనిపోయిన వారిలో ఆత్కూరు గ్రామ పంచాయతీఉపాధ్యక్షులొకరు

గన్నవరం, సెప్టెంబరు 10

గన్నవరం తాలూకా సూరంపల్లి గ్రామంలో నేటి ఉదయం సుమారు 10 గంటలకు బంజరు తగాదాలో మొఖాసాదారు కాల్చటంవలన ముగ్గురు చనిపోయారు. ఆరుగురు గాయపడ్డారు. ఆత్కూరు గ్రామ పంచాయతీ ఉపాధ్యక్షులు శ్రీ అన్నే రామారావు, వ్యవసాయకూలీ నాయకుడు శ్రీ బొడ్డపాటి లక్ష్మయ్య (సూరంపల్లి), శ్రీ బోడపాటి చినమంజయ్య (ముస్తాబాద) అక్కడికక్కడే తుపాకి గుండ్ల ఫలితంగా మరణించారు

గాయపడ్డవారిలో ఈ క్రింది వారు కూడా వున్నారు.

శ్రీ జాస్తి రామారావు, కరిమెళ్ళ సుబ్బయ్య, కరిమెళ్ళ వెంకయ్య, ముక్కాటుల వీరయ్య, మద్దు మూరి సత్యనారాయణ, కోలనుపాక వెంకట సుబ్బయ్యాచార్యులగార్లు.

సూరంపల్లి గ్రామంలో శ్రీ షేక్ మదారు, ఆదికోటి తిరుపతయ్య, బొడ్డా సుబులయ్య మొదలైన ఆరు కుటుంబాల వారు గత పన్నెండు సంవత్సరాలనుండి ఆ గ్రామ పెరవుక్రిందనున్న సుమారు 5 ఎకరాల అరవదిసెంట్ల గట్టులాలగుంట అనే బంజరుభూమిని సాగుచేసుకుంటున్నారు. ఈ బంజరు భూమికి ప్రక్కన భూములున్న ఆ గ్రామ మొఖాసాదార్లు ఈ బంజరుభూమినుండి వీరిని వెళ్లగొట్టడానికి అనేక ప్రయత్నాలు చేసి, చివరకు కోర్టులో కేసులు పెట్టి కూడా విఫలులైనట్లు తెలిసింది.

కోర్టులో పెట్టిన కేసులు కొట్టివేయబడుతూ, ఏదోరకంగా ఆ భూములనుండి సాగుదార్లను వెళ్ళగొట్టడానికి కుట్రలు పన్నసాగారు. ఈ సంవత్సరం కూడా సాగుదార్లు మామూలుగా ఆ భూమిని సాగుచేశారు.

ఆ భూమిలోని పైరును మొదట పక్కపరచాలని పైరు మీద గేటుట్లు నీరు పెట్టి, ఆ నీరు క్రింద పడ పోకుండా అడ్డు కట్టవేశారు. ఈ విషయం తహశీల్దారుగారికి, పోలీసులకు సాగుదార్లు మొదట్నుంచి తెలియజేయకున్నారు.

పోలీసులు నిన్న వచ్చిచూచి తమ వల్ల కాదని వెళ్ళిపోయారు. తగాదాను పరిష్కరించడానికి వెళ్ళినకాడ, తమపద్దతిలోనుంచి కాదని వెలుకటా ఉండగా అంతకు ముందే సిద్ధంగా ఉన్న మొఖాసాదార్లు మధ్యకక్షుల్లోపైన, తమ గార్లపైన కాల్పులు జరిపారు.

అన్నే రామారావు, బొడ్డపాటి లక్ష్మయ్య, బొడ్డపాటి చిన్న అంజయ్యగార్లకు బలమైన తుపాకీ దెబ్బలు తగలటంతో అక్కడికక్కడే చనిపోయారు. వీరుగాక ఇంకా ఆరుగురికికూడా తుపాకిగుళ్లు దెబ్బలు తగలగా విజయవాడలో ప్రభుత్వ ఆస్పత్రిలో జేర్చారు. వీరిలో సుద్దులూరిసత్యనారాయణగారికి మక్కువ కొంతభాగం తెగిపోయింది. కొలనుపాక వెంకటసుబ్బయ్యాచార్యులుగారికి కుడిభుజానికి బలమైనగాయం తగిలింది. మిగిలినవారికి కత్తులు రత్నాలదెబ్బలు తగిలాయి.

తగాదాలు సాగించినది మొఖాసాదారు చాయగుళ్ళ జోగి విజయరామారావు అని తెలుస్తోంది. ఈ కుట్రలో శ్రీ గొట్టిపూళ్ళ వెంకట శేష సుబ్రహ్మణ్యం గారిదని తెలుస్తోంది.

మొఖాసాదార్లు గొట్టిపూళ్ళ బాపయ్య, రామయ్య, భీమేశ్వరరావు, సుబ్బారావు, గోపాలరావు, నారాయణరావు కుతో ముప్పైకుంది యీ దాడిలో పాల్గొన్నట్లు తెలుస్తోంది.

బుక్కరాయ సముద్రం అధ్యక్షుని తొలగింపు

అనంతపురం, సెప్టెంబరు 9

అనంతపురంజిల్లా బుక్కరాయ సముద్రం పంచాయతీబోర్డు అధ్యక్షుడుగా వుండిన శ్రీ పాదరాళ్ళ లక్ష్మన్నగారిని ఆ పదవినుండి తొలగిస్తూ స్థానికసంస్థల డైరెక్టరు వుత్తరువు చేశారు. అందుమీదట శ్రీ లక్ష్మన్నగారు ప్రభుత్వంవారికి అర్జీలు చేసుకొనగా డైరెక్టరు వుత్తరువునే భాయపరుస్తూ ప్రభుత్వం సెప్టెంబరు 3 వ తేదీన తీర్పునిచ్చినట్లుగా యిక్కడికి వార్త చేరింది. శ్రీ లక్ష్మన్న సీంగనమల పంచాయతీ సమితి అధ్యక్షులుగా కూడా వున్నారు. అందువల్ల సమితికి త్వరలో ఎన్నికలు జరిగి కొత్త అధ్యక్షుని యెన్నుకుంటారని తెలుస్తున్నది. (వి. వి.)

సోషలిస్టు దేశాల సైనిక సన్నాహాలు

పాశ్చాత్యదేశాలనుండి వస్తున్న యుద్ధ ప్రమాదం దృష్ట్యా

మాస్కో, సెప్టెంబరు 9

పాశ్చాత్యదేశాలనుండి వస్తున్న యుద్ధప్రమాదాన్ని ఎదుర్కోవడానికై తమ రక్షణ స్థానాలను పటిష్టపరచుకొనేందుకు తీసుకోవలసిన చర్యలను రూపొందించవలసిందిగా రష్యా, తదితర వార్సాసంధి దేశాలు నేడు తమ సాయుధబలాల అధిపతులను ఆదేశించింది.

నిన్న, నేడు వార్సాలో వార్సా సంధిచేసుకొన్న ఎనిమిదిదేశాల రక్షణ మంత్రులూ, సాయుధబలాల అధిపతులు సమావేశమై చర్చలు జరిపారని "టాస్ ప్రకటించింది."

సమావేశానికి వార్సాసంధి సైన్యాల సర్వసేనాని మార్షల్ ఆండ్రీగ్రెచ్కో అధ్యక్షత వహించారు.

అట్లాంటిక్ కూటమిదేశాలు ఇటీవల తమ సైనికసన్నాహాలను ఎక్కువ చేశారని, ఆయుధాల పోటిని తీవ్రతరం చేస్తున్నారనీ, జర్మనీతో శాంతిసంధి తుదుర్చు కొందామంటూ సోవియట్ సోషలిస్టు దేశాలు చేస్తున్న ప్రతిపాదనకు ఇతోధిక ఆయుధధారణతో సమాధాన మిస్తున్నారనీ సమావేశం అభిప్రాయపడింది.

"శాంతియుద్ధాన్ని ప్రారంభిస్తాము జాగ్రత్త!" అనికూడా పాశ్చాత్య రాజ్యాలు బెదిరిస్తున్న పరిస్థితిదృష్ట్యాను తమతమ ప్రభుత్వాల ఆదేశాలను అనుసరించి, వార్సాసంధి సాయుధ బలాల సైనిక సమాయత్తతను హెచ్చించేందుకు నిర్దిష్టసమస్యలను చర్చించింది.

బ్రిటన్ - అమెరికాల అణు సైనికశక్తి

బ్రిటిష్ మంత్రి బెదరింపు

సర్రే (బ్రిటన్), సెప్టెంబరు 9

"అమెరికా బ్రిటన్‌ల భూతల, నౌకా విమానదళాల అణుబాంబుల ప్రయోగశక్తి అప్రతిహతమైనదని రష్యావాళ్లకు నిజంగా తెలుసు వనుకొంటాను" అని బ్రిటిషురక్షణమంత్రి నేడు కన్సర్వేటివ్ పార్టీ సమావేశంలో మాట్లాడు తూ అన్నారు. తమకు అణు, రాకెట్ ఆయుధాలున్నవని సోవియట్ యూనియన్ చేస్తున్న ప్రకటనలను ప్రస్తావిస్తూ, బ్రిటిష్ మంత్రి పై విధంగా అన్నారు.

బెర్లిన్ సమస్యను ప్రస్తావిస్తూ "మేము ఎవరికీ బెదరించడంలేదు' అయితే మా హక్కులను రక్షించుకోవడానికి మేము సిద్ధంగా వున్నాము.

"బెర్లిన్ పైకి క్లిష్ట పరిస్థితులను తెచ్చిపెట్టింది సోవియట్ ప్రభుత్వమే"నని ఆరోపించారు.

తాము జర్మనీలో తీసుకొన్న సైనిక చర్యలను సమర్థించుకొన్నారు.

బెర్లిన్ బరాసకు సైన్యాలు

కెనడా ప్రతిపక్ష నాయకుని సూచన

అటావా, సెప్టెంబరు 9

మధ్యప్రాచ్యంలోవున్న బరాకపై సైన్యాలను బెర్లిన్‌కు తరలించాలని కెనడా ప్రతిపక్ష నాయకుడు సూచించారు.

ఈ సైన్యంలో కెనడా సైనికులు చాలామంది వున్నారు. 5000 మంది సైనికుల్లో 1000 మంది కెనడా సైనికులు.

"తూర్పు జర్మనీలో ప్రత్యేక భూభాగమే పశ్చిమ బెర్లిన్"

ఉల్‌బ్రిక్ట్ ప్రకటన

బెర్లిన్, సెప్టెంబరు 9

"జర్మనీ ప్రజాతంత్ర రిపబ్లిక్‌లోపలవున్న ఒక ప్రత్యేకభూభాగమే పశ్చిమ బెర్లిన్" అని తూర్పుజర్మనీ కమ్యూనిస్టు నాయకుడు వాల్టర్ ఉల్‌బ్రిక్ట్ నేడిక్కడ చెప్పారు.

"ఈ ప్రత్యేక భూభాగంలో ఇతర దేశాలు సంబంధాలు ఏర్పరచుకోదలిస్తే జర్మనీ ప్రజాతంత్ర రిపబ్లిక్‌తో సంధి చేసుకొనవడ ద్వారా అంగీకారానికి రావచ్చు" అని ఒక ఎన్నికల సభలో ప్రసంగిస్తూ ఉల్‌బ్రిక్ట్ చెప్పారని తూర్పు జర్మనీ వార్తాసంస్థ ప్రకటించింది.

"పశ్చిమ బెర్లిన్ పశ్చిమరాజ్యాల వచ్చిందన్నారు.

కమ్యూనిస్టుపార్టీ ఎన్నికల ప్రణాళిక

సోమవారం నుంచి కేంద్ర కార్యవర్గ సమావేశంలోచర్చ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 9

భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గం సెప్టెంబరు 11 నుంచి ఇక్కడ కారంచేడులపాటు సమావేశ మవుతుంది. పార్టీ ఎన్నికల ప్రణాళిక ముసాయిదాను చర్చిస్తుంది. పార్టీ ఎన్నికల వ్యూహాన్ని వివరంగారూపొందిస్తుంది.

కేంద్రకార్యవర్గ సమావేశానంతరం జాతీయ సమితి సమావేశమై ఎన్నికల ప్రణాళికను ఖరారుచేస్తుంది.

కేంద్ర కార్యవర్గం, జాతీయ సమితి సమావేశాలలో ముఖ్యచర్చ నీయాంశం ఎన్నికల ప్రణాళిక అయినప్పటికీ, మాస్టర్ తారాసింగ్ నిరాహార దీక్ష కలవ పంజాబ్‌లో ఉత్పన్నమైన శాంతి పరిణామాలు, బెర్లిన్ వంటి ముఖ్యమైన అంతర్జాతీయ సమస్యలుకూడా చర్చకు రాగలవని తెలుస్తున్నది.

తాష్కెంట్‌లో నెహ్రూకు 2 లక్షల ప్రజల స్వాగతం

విదేశాలలోనెహ్రూ అందుకున్న బ్రహ్మాండమైన స్వాగతాల్లో ఇదొకటని విలేకరి వ్యాఖ్యా

తాష్కెంట్, సెప్టెంబరు 9

మధ్య ఆసియా నగరమైన తాష్కెంట్‌లో రెండులక్షల మంది పౌరులు నేడు నెహ్రూకు జయజయ ధ్వనాలతో స్వాగత మిచ్చారు విదేశాల్లో నెహ్రూకు ప్రజలిచ్చిన గొప్ప స్వాగతాల్లో ఇదొకటి అని ఏ టి. ఐ విలేకరి ప్రాస్తున్నాడు.

సోవియట్ ప్రధానితో సంధానమాలు సుగించుకొని భారత ప్రధాని స్వదేశానికి తిరిగి వెళ్తుతూ దారిలో ఇక్కడ ఆగారు. ఆయనకు స్వాగత మిత్వడానికి ఉజ్బెక్ ప్రజలు తాము సహజంగా ధరించే రంగురంగుల దుస్తులతో మహా స్తాలై విమానాశ్రయం చుట్టూ గూడారు.

ప్రధాని నెహ్రూ భారతదేశం తిరిగివెళుతూ నేడు తాష్కెంట్ చేరుకున్నారని "టాస్" ప్రకటించింది.

తాష్కెంటులో ఒక రోజు వుంటారని తెలుస్తున్నది.

తాష్కెంట్ విమానాశ్రయంలో ఉజ్బెక్ సోవియట్ రిపబ్లిక్ ప్రధాన మంత్రి ఆరిఫ్ అలిమూవ్ తదితరు ఉన్నతాధికారులు శ్రీ నెహ్రూను కలుసుకొన్నారు.

సోవియట్ రాజధానిలో నాలుగు రోజులు గడపిన శ్రీ నెహ్రూ నేడు మాస్కో విమానాశ్రయంలో సోవియట్ ప్రధానమంత్రి, విదేశాంగ మంత్రి వీడ్కోలు ఇచ్చారు.

తాష్కెంట్‌లో ఒకరోజు గడిపిన తర్వాత సోమవారంనాటికి శ్రీ నెహ్రూ ఢిల్లీకి చేరుకుంటారని అంటున్నారు.

జయజయ ధ్వానాలు చేస్తున్న ప్రజలనుద్దేశిస్తూ, ప్రపంచశాంతినిపరిరక్షించవలసిన ఆవశ్యకతను గూర్చి శ్రీ నెహ్రూ ఉద్ఘాటించారు.

శ్రీ నెహ్రూ ఇలా అన్నారు :

"శాంతి ప్రధానమైనది. శాంతి అదృశ్యమయితే యుద్ధమేవస్తే, మన ఆదర్శాలు, మన ప్రయత్నాలు అంతా నిష్ప్రయోజనమౌతాయి."

ఆవ పందోహంలో చాలా మంది పిల్లలున్నారు. ప్రజలు ఒక వైపు స్వాగత నినాదాలిస్తూ వుండగా, మరొవైపు పిల్లలు పూలవర్షం కురిపిస్తూ వుండగా శ్రీ నెహ్రూ తన కారులో నిలబడి నగర వీధులమధ్య ప్రభుత్వ అతిథి భవనానికి వెళ్లారు.

మాస్కోలోవుండగా వీరు సోవియట్ ప్రధానితో మొత్తం 7 గంటల పాటు కాలంగడుపుతూ మామేళ మైన అంతర్జాతీయ విషయాలను, సోవియట్ - భారత సంబంధాలను గురించి చర్చించారు.

మాస్కో విమానాశ్రయంలో శ్రీ నెహ్రూ క్లుప్తంగా మాట్లాడుతూగాని క్రుశ్చేవ్‌తో జరిపిన సంభాషణలను గురించి ప్రస్తావించలేదు అయితే "ఇప్పుడు పరస్పరం అభిప్రాయాలను తెలుపుకున్నందువల్ల వారితో కొన్ని అంతర్జాతీయ సమస్యల పరిష్కారానికి కూడ ముఖ్యమే"అని చెప్పారు.

ప్రధాని క్రుశ్చేవ్ కూడా భారతదేశం సందర్శించగలరని ఆశిస్తున్నానని, అలా వచ్చినప్పుడు వారికి ఘనస్వాగతం లభించగలదనీ చెప్పారు.

ఆతర్వాత ఇరువురు ప్రధానులు సంక్షిప్తంగా ఆప్యాయంగా కరచాలనం చేసుకొన్నారు.

పసిఫిక్‌లో రాకెట్ల ప్రయోగ పరీక్షలను రష్యా సన్నాహం

మాస్కో, సెప్టెంబరు 10

హవాయి దీవికి సైనికి దిక్కుగా 1,000 మైళ్ళ దూరంలో సోవియట్ యూనియన్ పసిఫిక్ ప్రాంతంలో పలు అంతరంగల రాకెట్లను త్వరలో పరీక్షార్థం ప్రయోగించనున్నదని తరువు ఒక ప్రధాన శాలయనునీ, జర్మనీ ప్రజాతంత్ర రిపబ్లిక్ మధ్యగల సామ్యవాదులు సహకారాలు అనిచెప్పే మతిలేని మాటలన్నీ ఇప్పుడు సమాప్తమయ్యాయి" అని కూడ అన్నారు.

తూర్పు జర్మనీ తన పరిహారాలపై తీసుకొన్న చర్యలవల్ల పశ్చిమ బెర్లిన్ ఒక యుద్ధకేంద్రగా కావడం అదుపులోకి వచ్చిందన్నారు.

"టాస్" నేడు ప్రకటించింది.

ఈ పరీక్షలు పట్టి బుధవారం అర్ధరాత్రి 15 వ తేదీ లోపు జరుగుతాయి. పసిఫిక్ ప్రాంతంలో సముద్ర, గగన మార్గాలను వినియోగించే నౌకలు ఈ ప్రయోగాలు జరిగే చుట్టుపక్కల ప్రయోగ ప్రాంతాన్ని వినియోగించరాదని అనేకాల ప్రభుత్వాలను కోరింది.

అంతర్జాతీయంలో శాంతి పరిరక్షణకు జరిగేందుకై సోవియట్ శాంతిచేత్తులు కోరడానికి వారు కాలాల ద్వారా పలు అంచలంగల అనేక రకాల శక్తివంతమైన రాకెట్లను ప్రయోగించాలని నిర్ణయించారని ఆ ప్రకటనలో వుంది.

యూరప్‌లో అమెరికా సేనల మోహరింపు

అదనంగా 40,000 మంది సైనికులను పంపాలని రక్షణశాఖ నిర్ణయం

వాషింగ్టన్, సెప్టెంబరు 9

యూరప్‌లో ఇప్పుడున్న తమ సేనలుగాక అదనంగా మరో 40,000 మంది సైనికులను "తక్షణ భవిష్యత్తులో" యూరప్‌కు పంపబోతున్నామని అమెరికా రక్షణశాఖామంత్రి రాబర్ట్ మాక్‌నామారా నేడు ప్రకటించారు.

అతి సమయంలో యూరప్ ఖండాలారిక్ సోర్‌స్టాడ్ (అమెరికా) కోరినదనీ యీ సైనికుల కుటుంబాలను పంపడం అక్టోబరు 9 వ తేదీనుండి నిలిపివేస్తామని రక్షణశాఖ ప్రకటించింది.

ఇలా యీ కుటుంబాల ప్రయాణం నిలిపివేత బెల్జియం, డెన్మార్క్, ఫ్రాన్స్, పశ్చిమ జర్మనీ, గ్రీసు, ఇటలీ, లక్సెంబర్గ్, నెదర్లాండ్స్, నార్వే, పోర్చుగల్, స్పెయిన్, టర్కీ, బ్రిటన్ దేశాలకు వర్తిస్తుందని ఆ ప్రకటన తెలిపింది.

బెర్లిన్ విషయమై ప్రాచ్య పశ్చిమ రాజ్యాలమధ్య ఉద్రిక్తత పెరిగినదాని ఫలితంగా ఇలా అదనపు సైన్యాలను పంపవలసిందని యూరప్‌లోని పశ్చిమ రాజ్యాల సేనల సర్వసైన్యాధిపతి కోరినట్లు తెలిసింది.

జర్మనీలోవున్న 7వ సైన్యాన్ని దాని పక్షంలో క్రిని ఇనుపుడింపజేయటానికే యీ సైన్యాలను పంపుతున్నారు ఈ ఏడాది చివరలో జర్మనీకి వెళ్ళవలసిన 8,000 మంది సైనికులూ గాక యీ సైన్యం అదనంగా పోతున్నది.

పశ్చిమ యూరప్‌లో ఇప్పటికే 2,50,000 మంది అమెరికా సైనికులు వున్నారు. పశ్చిమ జర్మనీలో ప్రస్తుతం వున్న విడు కాల్బలాలు, సాయుధ దళాల డివిజన్లు ఇందులో భాగమే.

ప్లవనామ సంవత్సర
భాద్రపద శు॥ పాడ్యమి ఉ 10-29
ఉత్తర సా 4-39

విశాలాంధ్ర

సోమవారం 11-9-1961

తిరిగి ఘోషం

అనంతపురం జిల్లా అంతటా తీవ్రమైన కరువు పరిస్థితులేర్పడ్డట్లు వార్తలు తెలియ జేస్తున్నాయి.

జిల్లా పరిషత్ అధ్యక్షులు, శ్రీ చిదంబర రెడ్డిగారొక ప్రకటనచేస్తూ గత నాలుగేండ్లగా వర్షాలు లేక ప్రజలు పడుతున్న ఇబ్బందులు ఈ నీడు పరాకాష్ట నందుకున్నాయని తెలియ జేశారు

వర్షాభావంవల్ల వేసిన పంటలు ఎండిపోయినవి. ఇక ఇప్పుడు వాన కురిసినా తిరిగి పంటలు మొలకెత్తటం అసాధ్యం రైతులు విత్తనాల గింజలను సైతం అమ్ముకు తిని కాలక్షేపం చేస్తున్నారు మైనర్ ఇరిగేషన్ పనులు నిర్వర్తించే బాధ్యతనైతే జిల్లా పరిషత్తులకు మార్చారేగాని, ఆ పనులకు నిధులు కేటాయించనందున, పనులు మాత్రం జరగటం లేదు ఆకలిచావులు గనక ఏర్పడితే అందుకు ప్రభుత్వమే బాధ్యత వహించవలసి ఉంటుందని కూడా శ్రీ చిదంబరరెడ్డిగారు హెచ్చరించారు

కల్యాణదుర్గం లో 2,500 మందితో జరిగిన ఆకలియాత్ర ఉరవకొండ తాలూకాలోని వివిధ గ్రామాల నుండి పదివేల మంది వ్యవసాయ కార్మికులు, పేద రైతులు, రెవిన్యూబోర్డు సభ్యుని వద్దకు రాయబారం వెళ్ళి వెంటనే గంజి కేంద్రాలను ప్రారంభించి, కరువు పనులు ప్రారంభించాలని చేసినవిజ్ఞప్తి పరిస్థితులు ఎంతతీవ్ర రూపం ధరించాయో తెలియ జేస్తున్నాయి.

చిత్తూరుజిల్లా మదనపల్లి తాలూకా నుండి ఆకలి చావుల వార్తలుకూడా వస్తున్నాయి

అనంతపురం జిల్లాలో ఏర్పడ కరువు పరిస్థితులు 1952 - 53 నాటి క్షామపరిస్థితులంత తీవ్రంగా ఉన్నట్లు తెలుస్తున్నది

ప్రభుత్వం వెంటనే కదిలి, గంజి కేంద్రాలు స్థాపించి, కరువు నివారణ పనులను ఏర్పరచాలి తక్కావి రుణాల వసూలు నుతదితర వ్యవసాయ రుణాల వసూలును వాయిదా వేయాలి

రాయలసీమ క్షామనివారణకై ప్రభుత్వం శాశ్వత చర్యలు తీసుకోవలసిన అవసరం గురించి, ప్రజలు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు ఎంత కాలంగానో తుందోళన చేస్తున్నారు కేంద్రం నుండి ప్రత్యేక నిధులను సంపాదించాలని, ఒక ఉన్నతాధికార క్షామ నివారణ బోర్డును ఏర్పరచాలని కోరుతున్నారు

కాని ప్రభుత్వం ఈ కోర్కెలను పెడచెవిని పెడుతున్నది ఇల్లు తగలబడుతున్నప్పుడునూతినితవ్వ నారంభించిన విధంగా ఆకలి చావులవరకు కరువు పరిస్థితు లేర్పడ్డమీదట ఏవో తాత్కాలిక ఉపశమన చర్యలకు పూనుకుంటున్నది

తుంగభద్ర ఎగువకాల్వ, పని అనుకున్న మేరకు సకాలంలో జరిగి ఉంటే, రాయలసీమ క్షామ పరిస్థితి కొంతైనా మెరుగయేది అది జరగటంలేదు

ప్రభుత్వం ఇకనైనా కదిలి, కరువునివారణకై తక్షణ చర్యలకు, శాశ్వత చర్యలకు పూనుకోవాలి

అన్ని పార్టీలకు చెందిన ప్రజలు గ్రామ గ్రామాన అఖిలపక్ష కమిటీలేర్పరచి, కరువు నివారణ పనులు ప్రారంభించ వలసిందిగా ప్రభుత్వంపై వత్తిడి తేవాలి ప్రభుత్వం చేసే సాయం సక్రమంగా అందకపోతే అందేటట్లు, స్వయంసహాయం ద్వారా ప్రజలలో ధృతిని కలిగించేందుకు కూడా అఖిలపక్ష కమిటీలు తోడ్పడాలి అదే నేటి తక్షణ కర్తవ్యం

జెనీవా అణ్వాస్త్రనిషేధ సమావేశం వాయిదా

బహుశా ఇది మళ్ళీ సమావేశం కాకపోవచ్చునని అభిజ్ఞుల భావం

జెనీవా, సెప్టెంబరు 9

అణ్వస్త్ర పరీక్షల నిషేధంపై జరుగుతున్న త్రైరాజ్య సమావేశం వచ్చే బారాస సమావేశం పూర్తి అయ్యేవరకు వాయిదా పడింది. బహుశా ఇది ఇక సమావేశం కాదేమోనని పరిశీలకుల అభిప్రాయం

అమెరికా కూడ భూగర్భంలోను, పరిశోధనశాలల్లోను అణ్వాస్త్ర పరీక్షలు ప్రారంభించాలని ప్రకటించిన పరిస్థితిలో ఈ సమావేశం వాయిదా పడింది

సమావేశాన్ని వాయిదా వేయించాలని బ్రిటన్, అమెరికాలు నిర్ణయించుకొన్నాయి. తరువాత అమెరికా వాయిదా ప్రతిపాదన చేసింది.

అధ్యక్షస్థానంలోవున్న సోవియట్ ప్రతినిధి ఇందుకు అంగీకరించాడు. ఆయన సమావేశం వాయిదావేసి అధ్యక్ష దండం పుచ్చుకొని సభా భవనం వదలి వెళ్ళిపోయాడు.

అంతకుముందు సోవియట్ ప్రతినిధి సోవియట్ ప్రధాని తరఫున మాట్లాడుతూ, అణుపరీక్షల పూర్తి నిషేధంపై బ్రిటన్, అమెరికాలు చేసిన ప్రతిపాదన సోవియట్ యూనియన్‌కు అంగీకారయోగ్యం కాదని ప్రకటించాడు.

కట్చే బారాస సర్వసభ్య సమావేశం అణ్వాయుధాల సమస్యను చర్చించనున్నది.

గొండలవీడు గ్రామ హరిజనులకు భూమి

60ఎకరాలు మంజూరుచేస్తూ మంత్రి ఉత్తర్వు

[విశాలాంధ్ర విశేష]

హైద్రాబాద్, సెప్టెంబరు 9

నెల్లూరుజిల్లాలోని ఆత్మకూరు తాలూకాకు చెందిన గొండలవీడుగ్రామంలోని హరిజనులకు 60 ఎకరాల భూమిని మంజూరుచేస్తూ రాష్ట్ర రెవిన్యూ మంత్రి శ్రీ కె. బి. రంగారెడ్డి నిన్న ఉత్తర్వులు జారీచేశారు

ఈ గ్రామ హరిజనులకు భూమి యివ్వాలన్న విషయమై 1950 నుండీ చాలకాలం సర్వేలు జరిగాయి. 1950 లోనే మొత్తం 60 ఎకరాల భూమి హరిజనులకు కేటాయించినప్పటికీ అందులో 40 ఎకరాల భూమి శ్రీ పి. రామిరెడ్డి అనే వ్యక్తి స్వాధీనంలో వుంది. దురాక్రమణతోనూ, ఇతర పద్ధతుల ద్వారానూ శ్రీ పి. రామిరెడ్డి ఈ భూమిని ఇన్ని సంవత్సరాలుగా తన స్వాధీనంలోనే వుంచుకుంటూ వచ్చాడు

శ్రీ పి. రామిరెడ్డిని ఆ భూమి నుండి తొలగించాలని నెల్లూరు కలెక్టరూ, రెవిన్యూబోర్డు అధికారులూ, ప్రభుత్వమూ రెండుసార్లు ఉత్తర్వులు జారీ చేయడంకూడా జరిగింది హరిజనులకు ఆ భూమిని పంచాలనికూడా ఉత్తర్వులన్నాయి కాగా ఇంతకాలంగానూ శ్రీ పి. రామిరెడ్డి ఎప్పటికప్పుడు ప్రభుత్వం పద్దనుండి స్టే ఆర్డర్లు పొందుతూ, ఆ భూమిని తన ఆక్రమణ క్రిందనే వుంచుకుంటున్నాడు.

1959 సంవత్సరంలోకూడ సమస్యలను శ్రీ స్వర్ణ వేణయ్య (కమ్యూ), నెల్లూరు జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ అధ్యక్షులు హరిజనుల తరఫున ప్రభుత్వానికి ఒక పిటిషన్ పెట్టారు అప్పటి నుండీ నిన్నటివరకూ ఈ సమస్య ఎటూ తేలకుండా ఉపముఖ్యమంత్రివద్ద వానుతూవుంది

ఆత్మకూరు తాలూకాలోని పదగండ్ల గ్రామంలో భూస్వామి శ్రీ పి. రామిరెడ్డికి 60 ఎకరాల భూమివుంది. ఈ విషయం పెట్టుకున్న పిటిషన్‌ను నిన్న ఉపముఖ్యమంత్రి తోసిపుచ్చారు.

సంఘ సేవకుల జీతాల స్కేళ్లు

పునర్నిర్ణయంచేయవలసిందిగా రాష్ట్రాలకు కేంద్రం సూచన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 9

ఆరోగ్య కార్యక్రమాలలో పనిచేసే సంఘ సేవకులు (సోషల్ వర్కర్స్) జీతాల స్కేళ్ళను పునర్నిర్ణయం చేయాలని రాష్ట్రప్రభుత్వాలకు కేంద్ర ప్రభుత్వం సూచించినట్లు తెలుస్తున్నది. ఆ విధంగా చేస్తే అర్హత, శిక్షణ కలిగిన సిబ్బందిని ఆకర్షించవచ్చునని కేంద్ర ప్రభుత్వం తెలియజేసింది.

కేంద్ర ప్రభుత్వం క్రింద ఉన్న సోషల్ వర్కర్లకు, రాష్ట్ర ప్రభుత్వాల క్రిందనున్న సోషల్ వర్కర్లకు సమాన జీతాల స్కేళ్ళలోఉన్న వ్యత్యాసాన్ని తగ్గించవలయాలని కేంద్రం చెప్పింది శిక్షణ పొందిన కార్యకర్తలు లేకపోవడంవలన కుటుంబ నియంత్రణ, తదితర ఆరోగ్యపథకాలు కుంటు పడకూడదని కేంద్రం తెలియపరచింది.

బాలికలకు నిర్బంధ ఉచిత ప్రాథమికవిద్య

ఏర్పరచాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 9

జాతీయ ప్రాతిపదికపై బాలికలకు నిర్బంధోచిత ప్రాథమిక విద్యను ఏర్పరచాలని కేంద్ర సమాజసేవలలో విద్యావేత్తలు, సంఘ సేవకులు, పార్లమెంటు సభ్యులు ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు

దేశంలో బాలికల విద్యవ్యాప్తికి ప్రత్యేక ప్రోత్సాహక పథకాలు అవసరమని సమావేశం తీర్మానించింది ఇట్టి ప్రోత్సాహక పథకాలకు రెండవప్రణాళికలో కేటాయింపు జరిగిందని, కాని మూడవ ప్రణాళికలో ఏమీ కేటాయింపు జరగలేదని తీర్మానం పేర్కొన్నది

బాలికలకు విద్యార్థి నిలయాలు, సహశిక్షణ అధ్యాపకుల సంఖ్య పెంచడం, వారికి ఇళ్ళను నిర్మించడం, బాలికలకు వసతి గృహాలు మున్నగు ప్రోత్సాహక పథకాలకు రు 36 కోట్లనుంచి రు 41 కోట్లవరకు కేటాయించాలని తీర్మానంలో కోరారు.

స్త్రీవిద్యకు అధికతర ప్రాధాన్యతను ఇవ్వాలని నొక్కి చెప్పిన పార్లమెంటు సభ్యులలో శ్రీమతి రేణూచక్రవర్తి (కమ్యూనిస్టు), శ్రీమతి ఇలా పాలీ చౌధరి, శ్రీ హెచ్. పి. సాహూజీ, శ్రీ రాధారమణ్, శ్రీ అజిత్ ఆచార్య ఉన్నారు.

సిద్దినేని అమ్మయ్య, మున్నగు 7మంది అరెస్టు

అవనిగడ్డ, సెప్టెంబరు 8

ఈనెల మూడవతేదీన కోడూరు గ్రామంలో ఊరేగింపు అనేపేరిట అల్లరి చేసినందుకు సిద్దినేని అమ్మయ్యతోసహా ఏడుగురు కాంగ్రెసు నాయకులు అరెస్టు అయ్యారు.

కోడూరులో 3 వ తేదీ సాయంత్రం 4½ గంటలకు ఊరేగింపు వుంటుందని, ఆ ఊరేగింపు కోడూరు పంటకాలువ వద్ద నుండి అన్నంబారి సత్రమువరకు అని కరపత్రం ప్రకటించారు ప్రకటించిన దారిని విడిచిపెట్టి పంచాయతీ ఆఫీసువున్న మరొక రోడ్డుకు ఊరేగింపు వెళ్ళింది ఊరేగింపులో నినాదాలుచూస్తే దానిని రేపెట్టాలో ఎవరికి వారే నిర్ణయించుకోవచ్చు నినాదాలిచ్చి. "బోర్డు ప్రెసిడెంటు శ్రీ చల్లపల్లి శ్రీనివాసరావు నశించాలి" "వైస్ ప్రెసిడెంటు పెద్ది వెంకటేశ్వర్లును ఓడించాలి." "సిద్దినేని అమ్మయ్యా వర్రిల్లాలి" ఊరేగింపుదారులు ముఖ కళేవరాలనుబట్టి వారంతా తప్పుత్రాగియున్నట్లు స్పష్టమైంది ఊరేగింపులో బెయిలుమీదవున్న హత్యకేసు ముద్దాయిలు కోట ప్రసాదరావు, కేపల్లె వెంకట సుబ్బారావు, కేపల్లె సుబ్బారావు వగైరాలు పాల్గొనివున్నారు.

ఊరేగింపులోనినాదాలు పంచాయతీ ఆఫీసువద్ద వున్న పెద్ది అంజయ్య కుమార్డు శ్రీరాములుకూ, పెద్ది రామస్వామి కుమార్డు శ్రీరాములుకూ, షేక్ అబ్దుల్ రహీమాన్‌కూ తీవ్రంగా కొట్టారు శ్రీనివాసరావును బయటకు రమ్మంటూ పంచాయతీబోర్డు ఆఫీసు మీద రాళ్ళు విసిరారు.

శ్రీ పరగాబత్తులసుబ్బయ్యగారి ఇంటి తలుపులు బద్దలు కొట్టారు ఇంటిపై పెంకులు ఎగుకొట్టారు. ఈ జరిగినదంతా పంచాయతీ బోర్డు అధ్యక్షులు శ్రీ చల్లపల్లి శ్రీనివాసరావుగారు డి. వై. యస్. పి. తో చెప్పి సర్కిల్ ఇన్‌స్పెక్టరుకు రిపోర్టు యిచ్చారు

ఇది జరిగిన తర్వాత 4 వ తేదీన చల్లపల్లి శ్రీనివాసరావు పోలీస్ స్టేషనుకు వెళ్ళి తిరిగివస్తూ వుండగా, బ్యాంకు ఆఫీసువద్ద యూనియన్ వెంకటేశ్వర్లు, కరణం పాట బాబుసుందరయ్య అడ్డగించారు. ఈ ఇద్దరినీ పోలీసులు అరెస్టుచేశారు

తటస్థ రాజ్యాలను చీల్చే ప్రయత్నం

అమెరికా పత్రికల వార్తల ధోరణి, నెహ్రూపై విసుర్లు

బారాస, సెప్టెంబరు 10

భారత ప్రధాని సోవియట్ యూనియన్ సందర్శనపైన, తటస్థ దేశాలపై, జాతీయకూటమి వ్యవస్థపైన అమెరికా పత్రికల్లో వస్తున్న వార్తలనుబట్టి తటస్థదేశాలలో చీలికలు తెచ్చి బారాసలో వారి పలుకుబడిని తగ్గించాలని అమెరికా ప్రయత్నిస్తున్నట్లు కనిపిస్తున్నదని పి. టి. ఐ. విశేషకు చెప్పాడు.

సోవియట్ అణు పరీక్షలపై మాస్కోలో ప్రధాని నెహ్రూ చేస్తున్న ప్రకటనలో 'జంకు' కనిపిస్తున్నదని ఈ పత్రికలు వ్రాశాయి

బ్రిటిష్ ప్రతినిధి వ్యాఖ్య

పరిష్కారం కాకుండానిల్చిపోయిన అన్ని సమస్యలను సంప్రదింపులద్వారా అగ్రరాజ్యాలు పరిష్కరించుకోవాలని బెల్ గ్రేడ్ సమావేశం పిలుపిచ్చిన తీర్మానాన్ని తాము బలపరుస్తున్నామని బ్రిటిష్ ప్రతినిధి అంటున్నాడు.

ఏలూరు కమ్యూనిస్టు పార్టీకి మైక్ సెట్టు

ఏలూరు, సెప్టెంబరు 10

లోగడ నిర్లక్ష్యం చేసిన మేరకు సుమారు రు 1200 ల విలువగల ఒక మైక్ సెట్టును ఏలూరు కమ్యూనిస్టు కమిటీకి యాచేచినయంలో ఏలూరు పట్టణబజారు కమ్యూనిస్టులాకు సమాన మైన వ్యక్తులవారిగా చందాలను వేసుకొన్నారు.

మొన్న జరిగిన ఈ సమావేశానికి శ్రీ ఎస్. జి. పి. భట్టాచార్యగారు అధ్యక్షత వహించారు

శ్రీ సత్యేశ్వరరావు, శ్రీ గారపాటి సత్యనారాయణగార్లు ఈ సభలో పాల్గొన్నారు.

బాగ్దాదాలు శ్రీయుతులు ఎం. రత్నాచారి బ్రదర్సు రు 116 లు, జి. నరసింహారావు రు 116 లు, డి. అప్పలరాజు రు 116 లు, ఎల్. పాణిశిరరావు రు 116 లు, ఎల్. కాశాచారి రు 116 లు, దరిశాన్ మరీఫ్ రు 116 లు, భట్టాచార్య వర్కుపాపు వర్కర్సు రు 201 లు, పి. ఉమామహేశ్వరరావు రు 85 లు, ఎ. మాధవరావు రు 80 లు, రహీమాన్ మరీఫ్ రు 25 లు, జి. రామకృష్ణ రావు రు 25 లు, కిరాచ్ వెంకటాచారి రు 25 లు, డి. వీరాచారి రు 25 లు, ఎం. వెంకటేశ్వరరావు రు 25 లు, కె. వెంకటరత్నం రు 25 లు, చలపాక బ్రదర్సు రు 20 లు. మొత్తం రు 1122 లు.

హిందూసదస్సును నిషేధిస్తే...

తాము నిషేధాన్ని ఉల్లంఘించవలసి వస్తుందని సమావేశకర్త ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 9

ఢిల్లీలో జరగబోయే హిందూ సదస్సును ప్రభుత్వం నిషేధిస్తే సమావేశకర్తలు నిషేధాన్ని ఉల్లంఘించవలసి వస్తుందని హిందూమహాసభ ఉపాధ్యక్షుడు, సదస్సు సమావేశకర్త అయిన శ్రీ వి. జి. కేకాండే నేడిక్కడ ప్రకటించారు.

సదస్సు జరగకుండా చర్యతీసుకొనవలసని హోంమంత్రి పార్లమెంటులో సూచించారని ఆయన అన్నారు. పౌరహక్కులను అణచి వేయాలని హోంమంత్రి ఆలోచిస్తూ ఉన్నట్లయితే, ఆ సమాలను మేము ఎదుర్కొంటాం ఫలితాలకు ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించవలసి ఉంటుంది" అని శ్రీ కేకాండే అన్నారు.

పరీంనగర్ కళాశాల యూనియన్ ప్రారంభోత్సవం

కరీంనగర్, సెప్టెంబరు 10

కరీంనగర్‌లోని యస్ ఆర్ ఆర్ కళాశాల విద్యార్థి యూనియన్‌కు ఈ నెల 8 న కాసుసభ్యులు శ్రీ పి. వి. నరసింహారావు ప్రారంభోత్సవం జరుపగా సభకు కాసుమండలి అధ్యక్షులు శ్రీ మాడపాటి హనుమంతరావు అధ్యక్షత వహించారు.

'కేసరపల్లి హరిజనులను బేదఖల్ చేయకుండా చూస్తాను'

ప్రతిపక్షనాయకుడు శ్రీ సుందరయ్యకు ముఖ్యమంత్రి హామీ

(విశాలాంధ్ర విలేకరి)

హైద్రాబాద్, సెప్టెంబరు 10

ప్రస్తుతం కేసరపల్లి హరిజనులు సాగు చేస్తున్న భూమి (గతంలో మీర్జాపురం రాజాది) కి సంబంధించిన పైళ్ళను తెప్పించి దర్యాప్తు చేస్తానని, అంతవరకూ సాగు చేసుకొంటున్నహరిజన కుటుంబాలనుతొలగించకుండా వుండేటట్లుజూస్తానని ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య రాష్ట్రశాసనసభప్రతిపక్షనాయకులు శ్రీ సుందరయ్యకుహామీ యిచ్చినట్లు నేడు తెలియవచ్చింది

ప్రతిపక్ష నాయకులు శ్రీ సుందరయ్య ముఖ్యమంత్రివద్దకు రాయబారం వెళ్ళి ఆయనకు ఈ క్రింది విషయాలను నివేదించారు

గన్నవరంవద్ద నున్న 120 ఎకరాల భూమిని 1940 వ సంవత్సరంలో కేంద్ర రక్షణశాఖవారు విమానాశ్రయ నిర్మాణ నిమిత్తమై పిఠాపురంజమిందారు వద్ద తీసుకున్నారు

కాని తరువాత విమానాశ్రయం అవసరంలేదని కేంద్ర ప్రభుత్వాధికారులు తిరిగి ఆభూమిని మీర్జాపురం జమిందారుకు యివ్వాలని నిర్ణయించుకున్నారు మొదట్లో ఈ భూమికి ఎకరం ఒక్కింటికి రూ. 100 చొప్పున నష్టపరిహారంకూడా చెల్లించారు.

అయితే ఈ భూమి 1892-1916 సంవత్సరాలకుపూర్వ సెటిల్మెంటు రికార్డులలో "గోభూమి" క్రింద నమోదుచేయబడి వుంది. అయితే రక్షణ శాఖాధికారులు దానిని మీర్జాపురం జమీందారు స్వంత పేరిక్రింద భావించి, ఆయనవద్దగల ఎన్కౌంటర్ చేశారు.

ఇప్పుడా భూమిని 178 హరిజన కుటుంబాలు సాగు చేస్తున్నాయి. ఇందులో 20 ఎకరాలు సాగైనభూమి

దానిని గన్నవరం తాలూకాలోని కేసరపల్లి హరిజనులు గత 20 సంవత్సరాలుగా సాగుచేసుకుంటున్నారు. మిగతా భూమిని కొంతమంది 5, 10 సంవత్సరాలనుండి, మరికొంతమంది రెండు సంవత్సరాలనుండి సాగుచేస్తున్నారు

ఇప్పుడు జమీందారు, ఈ హరిజనుల్ని తొలగించి విజయవాడలోని కంట్రాక్టరైన శ్రీ దోనేపూడి వెంకటేశ్వర్లుకు లక్షరూపాయలకు అమ్మాలని చూస్తున్నాడు కలెక్టరు 144 వ సెక్షన్ జారీ చేశారు.

పై భూమిని సాగుచేసుకుంటున్న హరిజనులు శ్రీ సుందరయ్యను కలుసుకొని, తాము ఈసంవత్సరం ఆభూమిని దున్ని విత్తులు నాటామని, సెటిల్మెంటు రికార్డుల్లో పుట్టుగా ఇది "గోభూమి" అని కరణంలో తీసిని జమీందార్ స్వంత పేరిక్రింద పొరపాటున కేంద్రఅధికారి బ్రాసివుంటే వుండవచ్చునని, తిరిగి తమ పొరపాట్లను సరిదిద్దాలని చెప్పారు. తమకు ఈ భూమిని ఇప్పించవలసిందిగా కోరారు.

శ్రీ సుందరయ్య చెప్పిన విషయాలను విన్న ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య తన సూచనలలో ఇందులకు సంబంధించిన పైళ్ళన్నింటిని తెప్పించి దర్యాప్తు చేస్తానని, అంతవరకూ ఈ హరిజన కుటుంబాలను తొలగించకుండా వుండేటట్లు చూస్తానని హామీ యిచ్చినట్లు తెలుస్తోంది.

ఆంధ్రలో భూమి తనఖా అప్పులకు రు. 60 కోట్లు

ఉయ్యూరు, సెప్టెంబరు 10

కృతి ప్రణాళికాలలోల్పు, మధ్యమిక, దీర్ఘకాల బాయిదాలపై ఆంధ్రప్రదేశ్‌కు రిజర్వుబ్యాంకు అరవై కోట్ల రూపాయలు కేటాయించిందనీ, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనీ ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల రిజిస్ట్రార్ శ్రీ చంద్రశేఖరనాయుడుగారు ఉయ్యూరు సహకార భూమితనఖా బ్యాంకు మాతృ ధరణకు ప్రారంభోత్సవం చేస్తూ అన్నారు.

ఆగస్టు 28 న ఈ ప్రారంభోత్సవం జరిగింది

ఈ ప్రారంభోత్సవ సభకు ఆంధ్రప్రదేశ్ సహకారకేంద్ర భూమితనఖా బ్యాంకుఅధ్యక్షులు శ్రీ కరణం కృష్ణ కోదండరామిరెడ్డిగారు అధ్యక్షత వహించారు

బ్యాంకుఅధ్యక్షులు శ్రీ కరణం మేడల వెంకటేశ్వరరావుగారు స్వాగతం చెప్పారు.

విజయవాడ కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు అధ్యక్షులు శ్రీ ఈడ్పుగంటి బాలవీరరాఘవయ్యగారు సహకార పతాక నావిష్కరించారు.

ఆయన ప్రసంగిస్తూ, అమెరికాలోని సహకార సంఘాల నిర్వహణను గూర్చి తెలియజేశారు.

బ్యాంకుపాత తమస్వాగతపత్రంలో, తక్కావి ఋణములను భూమి తనఖా బ్యాంకుల ద్వారా యిప్పించాలనీ, ప్రతి సంచాయతీ సమితులలో సహభూమితనఖా బ్యాంకులు ప్రతినిధిని కోఆప్ట చేయాలనీ, ఆవు లక్షల రూపాయలకు పైగా వ్యాపారం చేసే బ్యాంకులకు ఒక్కొక్క సబ్‌రిజిస్ట్రారును నియమించాలనీ కోరారు

ఉయ్యూరు సహకార భూమి తనఖా బ్యాంకు 1950 లో 19 గ్రామముల పరిధులకు ఖండముగలిగి 85 గురు సభ్యులతో కేవలం రు 860 ల మేరధనంతో ప్రారంభింపబడింది

నేడు 88 గ్రామములగల పరిధులకు ఖండములతోను, 1858 "ఎ" క్లాసు సభ్యులతో, 2994 'బి' క్లాసు సభ్యులతో రు 1,97,874 ల మేర భూమితో, రు 67,082 ల మేర నిధితో పనిచేస్తోంది.

ఈ భవన నిర్మాణానికి సుమారు రు. 40 వేలకు పైగా అయింది.

శ్రీ కోదండరామిరెడ్డిగారు ప్రసంగిస్తూ, సహకార రంగంలోనికి రాజకీయాలను తీసుకురాకూడదనికోరారు.

కేంద్ర భూమి తనఖా బ్యాంకు కార్యదర్శి శ్రీ పాచర్ల దత్తాత్రేయులుగారు కూడా ప్రసంగించారు.

ఈ సందర్భంలో తాడిపత్రి భూమి తనఖా బ్యాంకుకు రాష్ట్రీయ షీల్డును కేంద్ర భూమి తనఖా బ్యాంకు తరఫున బహూకరించారు

రాత్రి బ్యాంకుసిబ్బంది "వైకుంఠ" నాటకం ప్రదర్శించింది.

నాటక కళాపరిషత్ సఫల సన్నాహాలు

గుంటూరు, సెప్టెంబరు 10

ఆంధ్రప్రదేశ్ నాటక కళాపరిషత్ కార్యవర్గ, పరిషద్వార్షిక మహాసభల ఆహ్వానసంఘం సంయుక్త సమావేశం నేటి ఉదయం పీకా దండయ్య పంతులు హాలులో శ్రీ పడింపల్లి వెంకటలక్ష్మీనరసింహారావుగారి అధ్యక్షతన జరిగింది.

పట్టణ జనపదులలో గుంటూరులో జరగబోయే వార్షిక మహాసభలు, నాటకాల పోటీలు వగైరా సందర్భంలో యింతవరకూ జరిగిన కార్యక్రమాన్ని సమీక్షించారు

ఇంతవరకూ కార్యవర్గంవారికి 46 నాటకాలు, 64 నాటికలు, 52 యోగధర పాత్రలు, 6 నృత్యప్రదర్శనలు, 8 ఏకపాత్రాభినయములు పోటీలలో పాల్గొనుటకు దరఖాస్తులు చేరాయి

ఈ దరఖాస్తులను పరిశీలించి పోటీలలో కేర్పరచవలసిన అంశాలను నిర్ణయించుటకు వలసినన్ని సభ్యులతో ఒక ఉపసంఘాన్ని నియమించారు

వార్షిక మహాసభలలో ప్రదర్శించుటకు ఒక ఎగ్జిబిషన్ నాటకాన్ని, (డాన్సు) నృత్య ప్రదర్శనాన్ని నిర్ణయించే బాధ్యతను ఆహ్వాన సంఘానికి విడిచిపెట్టారు ఒక సావనీర్ కమిటీని యేర్పాటుచేయ నిర్ణయించారుకూడా

నాటకాల ప్రదర్శనపై ప్రభుత్వం విధిస్తున్న పన్నును రద్దుచేయవలసినదిగా కోరుతూ యేకగ్రీవంగా ఒక తీర్మానం చేశారు. (వి. వి)

కొత్తజీతాలు అమలు జరగని ఏజన్సీ ఉపాధ్యాయులు

యెండెంబలి, సెప్టెంబరు 10

ఏజన్సీ ఎయిడెడ్ ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు (పార్వతీపురము ఏజన్సీ రేంజి) 1-11-58 నుండి రావలసిన కొత్తజీతాలు అమలు పరచలేదు మిగిలిన అన్ని డిపార్టుమెంటులకు క్రొత్తజీతములను యిచ్చుచున్నారు.

పశ్చిమగోదావరిజిల్లా కొయ్యలగూడెం ప్లెయిన్ ఏజన్సీ ఎయిడెడ్ ఉపాధ్యాయులకు 50% ఎక్స్‌గ్రేషియా మెంటుతో క్రొత్తజీతములను మంజూరుచేసి, 1-11-58 నుండి రాగల వ్యత్యాసములనుకూడ యిచ్చియున్నారు. భద్రగిరి, సీతంపేట బ్లాకురేంజి ఎయిడెడ్ ఉపాధ్యాయులకు ఇవేవీ అందలేదు. పై అధికారులకు విటీషనులద్వారా అర్థించినా ప్రయోజనం లేకుండావుంది.

కిల్లూరి చంద్రమౌళికి యడ్ల వెంకట్రావు పోటీ

తెనాలి, సెప్టెంబరు 10

తెనాలి తాలూకాలోని కేసూరు శాసనసభ నియోజకవర్గానికి స్వతంత్ర పార్టీ అభ్యర్థిగా శ్రీ యడ్ల వెంకట్రావుగారిని పార్టీ నియమించినట్లు రాష్ట్ర పార్టీ సహాయ కార్యదర్శి శ్రీ పసుపులేటి కోటేశ్వరరావుగారు ఇటీవల ఇక్కడ తెలియజేశారు

ఈ నియోజకవర్గంలోనే కాంగ్రెసు పార్టీ అభ్యర్థిగా మంత్రి శ్రీ కిల్లూరి చంద్రమౌళిగారు పోటీచేయనున్న విషయం పాఠకులకు విదితమే. (వి. వి)

'విశాలాంధ్ర' వారోత్సవం:

దళాలు చురుకుగా కదలుతున్న వార్తలు

గత మూడురోజుల్లోను 81 సంవత్సర చందాలు; 105 అర్ధ సంవత్సర చందాలడబ్బు చెల్లింపు

విజయవాడ, సెప్టెంబరు 10

శుక్ర, శని, ఆదివారాలలో 81 సంవత్సర చందాలు, 105 అర్ధ సంవత్సర చందాలు, కొన్ని మూడు మాసాల చందాలకు 'విశాలాంధ్ర' కార్యాలయంలో డబ్బు చెల్లించబడింది

ఈ క్రిందివిధంగా ఆయా గ్రామాలనుండి డబ్బు జేరింది వాట వివరాలు

"చిత్తూరు జిల్లా మూతకలబగ్రామం నుండి 1 సం॥ చందా, గుంటూరుజిల్లా నంబూరు పెంటునుంచి 2 సం॥ చందాలు, 4 అర్ధ సం॥ చందాలు, నల్లగొండ పార్టీకమిటీ 4 సం॥ చందాలు, 4 అర్ధ సం॥ చందాలు, చల్లపల్లి బ్లాకు కమిటీ, చల్లపల్లి పెంటులో 8 సం॥ చందాలు, పురిటిగడ్డ పెంటునుంచి 7 సం॥ చందాలు, 1 అర్ధ సం॥ చందా, కృష్ణాజిల్లా మూలిపూడి పెంటునుంచి 6 సం॥ చందాలు, 8 అర్ధ సం॥ చందాలు మూడు మాసాల చందాలు మూడు, గుంటూరు జిల్లా పొన్నెకల్లు పార్టీ బ్రాంచి 5 సం॥ చందాలు, మూడు మాసాల చందాలు మూడు, గుంటూరు జిల్లా కొల్లిపర గ్రామశాఖ 7 అర్ధ సం॥ చందాలు, పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురం నుంచి 2 సం॥ చందాలు, 1 అర్ధ సం॥ చందా, కృష్ణాజిల్లా అవనిగడ్డ బ్లాకు కమిటీ 11 సం॥ చందాలు, 12 అర్ధ సం॥ చందాలు, అనంతపురంనుండి 7 సం॥ చందాలు, 8 అర్ధ సం॥ చందాలు, గుంటూరుజిల్లా చింతపల్లిపాడునుండి 3 అర్ధ సం॥ చందాలు, గార్లపాడునుండి 1 అర్ధ సం॥ చందా, గుంటూరుజిల్లా పొన్నూరు గ్రామపార్టీ శాఖ 1 సం॥ చందా, 80 అర్ధ సంవత్సర చందాలు, గుంటూరుజిల్లా మంగళగిరి బ్లాకునుండి, 10 సం॥ చందాలు, 6 అర్ధసంవత్సర చందాలు, అనంతపురం నుండి 1 సం॥ చందా, పెదపడ్లపూడి పార్టీ శాఖ 7 సం॥ చందాలు, 9 అర్ధ సం॥ చందాలు, నల్లగొండజిల్లా హుజూర్‌నగర్ పార్టీ శాఖ 8 సం॥ చందాలు, 8 అర్ధ సం॥ సంవత్సరపు చందాలు, ఖమ్మంజిల్లా కర్నుపల్లి పార్టీ శాఖ 5 సం॥ చందాలు, 18 అర్ధ సం॥ చందాలు, కృష్ణాజిల్లా పెడనునుంచి 5 సం॥ చందాలు, 3 మూడు మాసాల చందాలు, అనంతపురంజిల్లా యాడికి పార్టీ శాఖనుండి 1 సం॥ చందా 2 అర్ధ సంవత్సర చందాలు జేరాయి.

భాషాప్రయుక్త రాష్ట్రంగా పంజాబ్

విభజించాలని కంచికచర్ల సభలో శ్రీ కడియాల గోపాలరావుగారి డిమాండ్

కంచికచర్ల, సెప్టెంబరు 10

పంజాబును భాషాప్రయుక్త రాష్ట్రంగా విభజించాలనీ, అందుకు ప్రధానిసెహగూ అంగీకరించాలనీ తమిళ కవరేడిన కృష్ణాజిల్లా కంచికచర్లలో జరిగిన బహిరంగ సభలో రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీ కడియాల గోపాలరావుగారు కోరారు.

అంతకుముందు కంచికచర్లలో బ్లాకు యూనియన్ కమ్యూనిస్టు సభ్యుల, సానుభూతిపరుల సర్వసభ్య సమావేశం జరిగింది. సమావేశంలో శ్రీ కడియాల గోపాలకృష్ణగారు రాజకీయపరిస

రేడియో

మంగళవారము, సెప్టెంబరు 12
శక 1883 భాద్రపద 21

విజయవాడ

351.1 మీ (840 కిలోహెర్జ్)

ఉదయం: 6-30 సుప్రభాతం; 6-35 భక్తిరంజని రంగరాజ ప్రబోధం రామచంద్ర స్తోత్రం; 6-55 ప్రసార విశేషాలు; 7-0 తెలుగు వార్తలు; 7-15 బెల్లారి వితల్ రావు: వేణువు; 7-45 సంగీత శిక్షణ; 8-0 ఆం. వా; 8-15 సినీ. వా; 8-30 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11-30 కాట్రగానము; 11-40 ఉన్నత పాఠశాలలకు (హై. కి); 12-10 వీణ: నిలయ విద్వాంసుడు; 12-30 కార్మికుల కార్యక్రమం (హై. కి); 1-0 కేరంటం - స్త్రీల కార్యక్రమము; 1-30 అలిత సంగీతం; 1-50 తె. వా; 2-0 ప్రసార సమాప్తి.

సాయంత్రము: 6-0 స్థానిక ప్రముఖులు; 6-5 ప్రాంతీయ వార్తలు; 6-15 సాహిత్య సందిని - సారస్వత కార్యక్రమము; 6-30 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 తె. వా; 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-45 రేడియో వార్తావాహిని (హై. కి); 8-0 బెల్లారి వితల్ రావు: వేణువు; 8-30 ఉభయ భాషలలోపరిశ్రోతల ఉత్తరాలకు జవాబులు; 8-45 ఫిల్మ్ సంగీతం, 9-0 ఆం. వా; 9-15 సుబద్ధ సంగీత్: ఎ. రామస్వామి: వయొలిన్; 9-30 రేడియో సంక్షిప్త శబ్ద చిత్రం (హై. కి), 10-30 ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ - ఎ.

405.4 మీ. (740 కిలోహెర్జ్)

ఉదయం: 6-30 సుప్రభాత్; 6-35 భక్తిరంజని: (వి. కి); 6-55 కార్యక్రమ వివరణ; 7-0 తె. వా; 7-15 విజయవాడ తరి; 7-45 సంగీత శిక్షణ; 8-0 ఆం. వా; 8-15 కొం. వా; 8-30 సులాం మహమ్మద్ఖాన్: సారంగి; 8-45 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11-40 ఉన్నత పాఠశాలలకు, 12-10 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ); 12-30 కార్మికుల కార్యక్రమం; 1-0 మహమ్ సంగీత్; 1-15 కాత్రీ మహంగీత్; 1-30 వాద్య గోష్ఠి; 1-50 తె. వా; 2-0 హై. వి. తరి; 2-10 ఉ. వా, 2-20 హై. వి. తరి; 2-30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 6-0 స్థానిక ప్రముఖులు; 6-5 ప్రాంతీయ వార్తలు; 6-15 సాహిత్య సందిని (వి. కి); 6-30 పగడాలు; 7-0 తె. వా; 7-15 మహాకవి శ్రీతలకు, 7-30 ఆటలు పాటలు (ఉర్దూ); 7.45 'రేడియో వార్తావాహిని' 7-55 విరాడు సంగీతము; 8-0 ప్రసంగం - (ఉర్దూ); 8-10 విరాడు సంగీతం; 8-15 శ్రోతల ఉత్తరాలకు జవాబులు; 9-30 ఎమ్. పి. సుందరం: వేణువు; 8-0 ఆం. వా; 9-15 ఉ. వా. 9-30 వెళ్ళిపోదలచి - రేడియో సంక్షిప్త శబ్ద చిత్రం, 10-30 ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ - బి

49.02 మీ (6120 కిలోహెర్జ్)

ఉదయం: 6-30 హై. ఎ. తరి; 8-45 ప్రసార సమాప్తి.

40.02 మీ (7140 కిలోహెర్జ్)

మధ్యాహ్నం: 11-40 హై. ఎ. తరి; 12-10 పి. సుప్రభాత్ వి: వయొలిన్; 12-30 హై. ఎ. తరి; 2-0 ఎమ్. ఎ. సుందరం: వయొలిన్; 2-30 ప్రసార సమాప్తి.

60.12మీ (4990 కిలోహెర్జ్)

సాయంత్రం: 6-0 హై. ఎ. తరి; 6-30 గ్రామస్థులకు; 7-0 తె. వా; 7-15 గ్రామస్థులకు; 7-45 హై. ఎ. తరి; 8-0 లయవిన్యాసం: ఎస్. లక్ష్మీనారాయణ: మృదంగం; 8-15 హై. ఎ. తరి; 9-11 శ్రీ మతి సంగీతం; 9-30 హై.ఎ.తరి, 10-30 ప్రసార సమాప్తి.

మద్రాస్ - బి

211.8 మీ (1420 కిలోహెర్జ్)

ఉదయం: 6-45 మంగళగానం; 7-0 తె. వా; 7-15 సంగీత మంజరి; 7-30 కె. ఎస్. రామమూర్తి బ్రహ్మణ్యం వయొలిన్; 8-0 ఆం. వా 8-15 ప్రసార సమాప్తి.

211.8 మీ (1420 కిలోహెర్జ్)

మధ్యాహ్నం: 12-0 కార్మికుల కార్యక్రమం (తమిళం); 12-30 మా. వా. 1-0 'ఎడు తపిట్ పెణ్' కామెడీ సీన్; 1-30 ఆం. వా; 1-40 కీర్త సంగీత; 1-50 తె. వా; 2-0 మధురగీతం; 2-10 ఉ. వా. 2-40 ప్రసార సమాప్తి.

211.8 మీ (1420 కిలోహెర్జ్)

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం; 5-50 స్థానిక ప్రముఖులు, వాణిజ్య వార్తలు (ఆంగ్లం); 6-0 ఆం. వా; 6-15 కార్యక్రమ వివరణ (తమిళం); 6-20 దమయంతి నల రాజు, 7-0 తె. వా; 7-15 వీణ: నిలయ విద్వాంసుడు; 7-30 ప్రసంగం (తమిళం), 7-45 పి. లీల, 9-0 ఆం. వా; 9-15 కవితలు భారతి - రూపకం (తమిళం); 9-30 సంగీతమాల; 10-30 ప్రసార సమాప్తి.

కేంద్ర ఆరోగ్య పథకాల వివరణ

కేంద్ర మంత్రి ప్రసంగం

(విశాలాంధ్ర విలేకరి)

హైద్రాబాద్, సెప్టెంబరు 10

తృతీయ ప్రణాళికలో ఆరోగ్య పథకాల అమలుకు అతిపరమైన ఒత్తిళ్లూ అవసరాలూ లంగరందడం లేదని నిస్పృహ చెందాల్సిన పనిలేదని కేంద్ర ఆరోగ్యశాఖామంత్రి శ్రీ డి. పి. కర్మార్కర్ కేంద్ర ఆరోగ్యసమితిలో మిగిలిన సమావేశంలో ప్రారంభోపన్యాసాలిస్తూ చెప్పారు.

మొదటి మూడు ప్రణాళికల్లోను ఆరోగ్యపథకాల అమలుల జరిపిన అభివృద్ధికి మంత్రి సంతృప్తిని వెలిబుచ్చారు.

తృతీయ ప్రణాళికలో ఆరోగ్య పథకాలపై రు. 841 కోట్లు వేటాయించబడిందన్నారు.

ఇనిగా: ఇతరవనర్లద్వారా 80-40 కోట్లు గ్రామీణ నీటిసరఫరా పథకానికి లభిస్తే మొత్తం ఆరోగ్యపథకం వ్యయం మొదటి వేటాయింపుతో పోల్చితే అంత అసంతృప్తికరంగా భావించనక్కరలేదన్నారు.

శ్రీ కర్మార్కర్ యింకా యిలా అన్నారు:

బోదకాళ్ళ వ్యాధి కొత్త ప్రాంతాలకు విస్తరిస్తోంది. ఈ వ్యాధి నివారణలో కొంగ అనుభవమున్న పూర్తి కాలం వినియోగించగల ఆరోగ్య సిబ్బందిని ప్రతి రాష్ట్ర ప్రజారోగ్య శాఖలోనూ నియమించడం అవసరం. ఊరూరే గండమాల (గాయత్రీ) వ్యాధి వుంది. దాని నివారణకై సంవత్సరానికి 16 వేల మెట్రిక్ టన్నుల లవణాన్ని ఉత్పత్తి చేసే అయొడైజేషన్ ఫ్యాక్టరీ ఒకటి రాజస్థాన్‌లోని సంభార్‌లో నెలకొనవున్నది. ఈ సమస్య తీవ్రతరమైనచోట్ల మాత్రమే ఉప్పు ఖరీదుకే దానిని కూడ సప్లయి చేస్తారు.

నీటి సరఫరా

"ఇక నీటి సరఫరా, పారిశుద్ధ్య సమస్య తీసుకుందాం: పీర్లు పట్టణ నీటి సప్లయి, పారిశుద్ధ్య పథకాలకు స్వయం సహాయక ప్రాతిపదికపై యోచనాలు చేయాలి. ఇందుకై ఏర్పడే రీజినల్ వాటర్ న్యూయెన్స్ బోర్డుల ద్వారా మార్కెట్లో వాటలకిన డబ్బు పొందవచ్చు.

"ఆహారపదార్థాల్లో కల్తీ పెరిగింది. కల్తీవ్యాపారం సుమారు 555శాతం ఎక్కువైంది అందుకనే ప్రజారోగ్యపరంగా ఆహారపదార్థాల కల్తీనిరోధక చట్టాన్ని మరింత పటిష్ఠపరచి, దీనిని సవరించే ప్రయత్నం చేయాలని చేస్తోంది.

"గత రెండు ప్రణాళికల కాలంలో మలేరియా వ్యాధి అదుపులోకి వచ్చింది. ఇప్పుడా వ్యాధిని నిరోధించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. మశూచి నివారణకు కూడా చర్యలు ప్రారంభమైనాయి. ప్రపంచ మలేరియా వ్యతిరేక సంస్థ బి. సి. జి. టీకాల కార్యక్రమం కొనసాగింది. కలరా మహమ్మారినికూడా నిరోధించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

తృతీయ ప్రణాళికలో పథకాలు

"కేంద్రం తలపెట్టిన పథకాలన్నింటినీ తగ్గించబడ్డాయి. ఇవి పోస్టు గ్రాడ్యుయేట్ వైద్యవిద్య, జిల్లాలకు నియంత్రణ; జిల్లా వైద్యబృందాల్లో పరిశోధన.

"అవసరం దృష్ట్యా ఆరోగ్య పథకానికి వేటాయించిన మొత్తంలో నీటి సప్లయి, పారిశుద్ధ్యపథకానికి, అంటువ్యాధుల నివారణ పథకానికి సగం వేటాయించబడుతుంది.

"1961 జూలైనాటికి క్షయవ్యాధి మనుషులపై మొత్తం 16 కోట్ల 55లక్షల మందిని పరీక్షచేశారు. కోట్ల 91 లక్షలమందికి టీకాలు వేశారు. మూడో ప్రణాళికలో ఈ వ్యాధి నిరోధానికై పెద్ద ఉద్యమం ప్రారంభింపబడుతుంది. 15సంవత్సరాలలోపు పిల్లలందరికీ టీకాలు వేయిస్తారు.

బెంగుళూరులోని జాతీయ క్షయవ్యాధి పరిశోధనా సంస్థ పక్క ఒక ట్రైనింగ్ సెంటర్‌ను ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది. శిశు వైద్య అభివృద్ధికి ప్రణాళికలో రు. 10 కోట్లు వేటాయించబడ్డాయి. ఇటీవల కేంద్ర ఆయుర్వేద పరిశోధనాసంస్థం ఆయుర్వేద విద్యా పథకాన్నొక దాన్ని తయారు చేసింది.

రఘునాథ్ నగర్ పంచాయతీ ఎన్నిక

లైబ్రరీ కమిటీ ఎన్నిక

[విశాలాంధ్ర విలేకరి]

హైద్రాబాద్, సెప్టెంబర్ 10

ఈనెల 8వ తేదీన జరిగిన రఘునాథ్‌నగర్ (అంబర్‌పేట) పంచాయతీ కమిటీ ఎన్నికల్లో ఈక్రిందివారు ఎన్నికైనారు.

ఎన్నిక మండల కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ ఎస్. రామిరెడ్డి అధ్యక్షతన యోర్పడ్డ అఖిల పార్టీ కమిటీ ఆధ్వర్యమున జరిగింది. సభ్యుల పేర్లను హైదరాబాద్ కార్పొరేషన్ సభ్యుడు శ్రీ బలరాం నూనించారు.

అధ్యక్షుడు: శ్రీ ఎస్. నరసింహం.
ఉపాధ్యక్షులు: ,, బి. ఎల్లయ్య
కార్యదర్శి: ,, ఎ. శివయ్య
సహాయకార్యదర్శి: ,, మాసయ్య
కోశాధికారి: ,, జి. నరసింహులు

ఇక మందర్భంగా లైబ్రరీ కమిటీ ఎన్నికలు జరిగాయి.

ఈ క్రిందివారు ఎన్నికైనారు:

అధ్యక్షుడు: శ్రీ బి. ఎస్. నరసింహారావు, ఉపాధ్యక్షులు: శ్రీ పి. మల్లేశం, కార్యదర్శి: జి. రాములు.

ఈనెల 14 నుండి సాంస్కృతిక కార్యక్రమం ఏర్పాటుచేయాలనికూడా పంచాయతీ కమిటీ నిశ్చయించింది.

ఇకముందు ఎన్నుకబడిన వారికి దినమతి లైసెన్సులను ఇచ్చే విధానాన్ని ప్రభుత్వం అవలంభించగలదని తెలుస్తున్నది.

స్వాతంత్ర్యోద్యమ రాజకీయబాధితులు

తమకు ఆర్థికసహాయం చేసేందుకుప్రభుత్వంశాసనం తేవాలని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 9

అఖిలభారత స్వాతంత్ర్య యోధుల (స్వాతంత్ర్యోద్యమ రాజకీయ బాధితులు) సమావేశంలో తమకు ఉపశమనం, ఆర్థిక పునరావాసం కల్పించడానికి కేంద్రప్రభుత్వం ఎట్టి జాప్యం లేకుండా సమగ్రమైన శాసనం చేయాలని నేడు తీర్మానించారు.

ఈ సమావేశం నేటితో ముగిసింది. దేశమంతటినుండి సుమారు 200 మంది ప్రతినిధులు వచ్చారు.

స్వాతంత్ర్యం వచ్చి 14 ఏళ్ళు గడచినతరువాతకూడ భారత స్వాతంత్ర్య యోధులపట్ల నిర్లక్ష్య నిరాదరణలు ప్రదర్శితమవుతున్నందుకు సమావేశం కారు విచారం వెలిబుచ్చుతూ తీర్మానించారు. ప్రతిరాష్ట్రంలోనుమరోంశాఖ క్రింద స్వాతంత్ర్యయోధుల బోర్డును ఏర్పరచాలని, వారి ఇబ్బందులను, కష్టాలను పరిశీలించి సలహాలలో చర్య కైకొనాలని కూడ ప్రభుత్వాన్ని కోరారు.

ఇంకా వారు క్రింది తీర్మానాలు చేశారు: అన్ని జాతీయ భావ వృద్ధి ప్రాజెక్టులలోను స్వాతంత్ర్యయోధులు పాల్గొనాలి. అత్యవసరపరిస్థితిలో దేశ రక్షణకోసం సర్వ త్యాగం చేయడానికి సిద్ధపడాలి. జాతీయాభివృద్ధి ప్రాజెక్టులలో పిల్లలిచ్చోట్ల రాజకీయ బాధితుల అనుభవాన్ని, సేవలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వినియోగించుకోవాలి.

క్రిమినల్ కేసులలో జ్యూడీషియల్ దేశం కొనబడిన స్వాతంత్ర్య యోధుల ఆస్తులు, భవనం తిరిగి వారికి ఇచ్చివేయాలి. న్యాయసంబంధమైన చిక్కుల మూలంగా అలా ఇచ్చివేయడం సాధ్యం కాకపోతే ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలి.

"చెడుచర్యలు" జాబితాలో ఉన్న కొంతమంది స్వాతంత్ర్యయోధుల పేర్లను ప్రభుత్వం తొలగించాలి. దేశమంతటి లోనూ అమరవీరులకు, నేతాజీ సుభాష్ చంద్రబోసు, రాజా మహేంద్ర ప్రతాప్ జాతీయ ప్రభుత్వాలకు పెలకొల్పిన స్మారకభవనాలు, కాబూల్ లలోను స్మారక చిహ్నాలను నెలకొల్పాలి.

దేశ బహిష్కారం చేయబడిన విప్లవ వీరులకు తిరిగి మాతృదేశం రాకడానికి ప్రభుత్వం అనుమతించాలి.

పబ్లిక్ జనరల్ ఎన్నికలలో అన్ని రాజకీయ పార్టీలు తమ అభ్యర్థులను నియమించేటప్పుడు రాజకీయ బాధితులకు తగిన ప్రాధాన్యమివ్వాలి.

కార్మిక గృహాల యాజమాన్యం

నిబంధనల సడలింపుకు కేంద్రం ఆమోదం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 9

పారిశ్రామిక గృహనిర్మాణ సబ్సిడీ పథకంక్రింద కట్టిన ఇళ్ళను అద్దె కొనుగోలు పద్ధతిపై కార్మికులు కొనడానికి వీలుగా నిబంధనలు సడలించడానికి కేంద్రప్రభుత్వం ఆమోదించింది. ఈ విధంగా నిబంధనలు సవరించాలని గత డిసెంబరులో సమావేశమైన గృహనిర్మాణ మంత్రుల కేంద్రానికి సిఫారసు చేశారు.

కార్మిక శాఖ మంత్రి శ్రీ ఎస్. రామిరెడ్డి అధ్యక్షతన యోర్పడ్డ అఖిల పార్టీ కమిటీ ఆధ్వర్యమున జరిగింది. సభ్యుల పేర్లను హైదరాబాద్ కార్పొరేషన్ సభ్యుడు శ్రీ బలరాం నూనించారు.

అధ్యక్షుడు: శ్రీ ఎస్. నరసింహం.
ఉపాధ్యక్షులు: ,, బి. ఎల్లయ్య
కార్యదర్శి: ,, ఎ. శివయ్య
సహాయకార్యదర్శి: ,, మాసయ్య
కోశాధికారి: ,, జి. నరసింహులు

ఇక మందర్భంగా లైబ్రరీ కమిటీ ఎన్నికలు జరిగాయి.

ఈ క్రిందివారు ఎన్నికైనారు:

అధ్యక్షుడు: శ్రీ బి. ఎస్. నరసింహారావు, ఉపాధ్యక్షులు: శ్రీ పి. మల్లేశం, కార్యదర్శి: జి. రాములు.

ఈనెల 14 నుండి సాంస్కృతిక కార్యక్రమం ఏర్పాటుచేయాలనికూడా పంచాయతీ కమిటీ నిశ్చయించింది.

మరికొంతమంది పనిలో తిరిగి చేరిక

కేంద్రోద్యోగుల సమ్మెలో పాల్గొన్నవారు

[విశాలాంధ్ర విలేకరి]

హైద్రాబాద్, సెప్టెంబరు 10

కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమ్మెలో పాల్గొన్నందుకు కక్ష కట్టింది ప్రభుత్వాధికారులు పని నుండి తొలగించిన ప్రకాశ్ టెలిగ్రాఫ్, యింజనీరింగ్ పనివారల సంఘం సర్కిల్ కార్యదర్శి శ్రీ పి. సూర్యనారాయణ, యూనియన్‌లో కొరకరగల కార్యకర్తలు శ్రీమతి శారదేశ్వరి, శ్రీ ఎం. జనార్దన్‌లను తిరిగి పనిలో చేర్చుకోబడ్డారు.

ఈ వార్తను ప్రకాశ్ టెలిగ్రాఫ్, పోస్టల్ పనివారల సంఘం అధ్యక్షులు శ్రీ సత్యనారాయణరెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు.

కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమాఖ్యలకూ, సంఘాలకూ త్వరలోనే తిరిగి గుర్తింపు లభిస్తుందని కేంద్ర హోం మంత్రి హోమా యిచ్చినందుకు శ్రీ సత్యనారాయణరెడ్డి హర్షం వెలిబుచ్చారు.

శ్రీ రెడ్డి తమ ప్రకటనలో యిలా యిలా తెలియజేశారు:

"పై ముగ్గురినీ తిరిగి పనిలోకి తీసుకోబడ్డంతో పోస్టల్, టెలిగ్రాఫ్ డివిజన్‌లోని టెలిఫోన్ సెక్షన్‌లో ఉద్యోగం లేకుండా లేదా సస్పెన్షన్‌లో వున్నవారుగాని ఒక్కరు కూడా లేరు. టెలిగ్రాఫ్ ట్రాఫిక్ ఎంప్లాయీస్ యూనియన్ సమాఖ్య కార్యదర్శులుగా ఉన్న ఇద్దరు పని చేస్తున్నారు. తమకున్న కంపల్సరీగా రిటైర్మెంటులో వున్నారు. ఈ టెలిగ్రాఫ్ సెక్షన్‌లో సికింద్రాబాద్‌కు చెందిన ముగ్గురు సెప్టెంబర్ 8వ తారీఖు మాత్రమే ప్రస్తుతం యింకా బర్తరఫ్‌లో వున్నారు. వీరిని కూడా త్వరలోనే తిరిగి పనిలో చేర్చుకోవచ్చు టెలిగ్రాఫ్ పోస్టు సర్కిల్ ఆఫీసు ఉపాధ్యక్షుడు శ్రీ పి.ఎస్.ఎన్. రాజు కూడా పనిలో చేర్చుకోబడ్డారు.

పోస్టల్ డివిజన్‌కు చెందిన నెల్లూరుకు సంబంధించిన ఇద్దరు కార్మికులు మాత్రం, హైకోర్టులో రిట్ పిటిషన్లను తీర్పు కట్టేవరకు సస్పెన్షన్‌లోనూ వుంటారు.

కత్వుల గ్రామంపై పోలీసు దాడి

తక్షణం విచారణ జరిపిస్తానని పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ హామీ

(విశాలాంధ్ర విలేకరి)

హైద్రాబాద్, సెప్టెంబరు 10

ఈ నెల 7వ తేదీన నల్లగొండజిల్లాలోని కత్వుల అనే గ్రామంపై జిల్లా పోలీసు సూపరింటెండెంట్ నిర్హేతుకంగా జరిపిన దాడి విషయమై వెంటనే విచారణ జరిపిస్తానని పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ రాష్ట్ర శాసనసభ ప్రతిపక్ష ఉపనాయకుడు, శ్రీ రావి నారాయణరెడ్డి, నల్లగొండజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ఎస్. రాఘవరెడ్డిగార్లకు హామీ యిచ్చారు.

శ్రీయుతులు నారాయణరెడ్డి, రాఘవరెడ్డి ఇన్‌స్పెక్టర్ జనరల్‌కు సమర్పించిన మెమొరాండంలో ఈ క్రింది విషయం తెలిపారు:

ఈ సంవత్సరం మొదట్లో కత్వుల గ్రామంలో పంచాయతీ ఎన్నికలు జరిగాయి. ఆ ఎన్నికల్లో కమ్యూనిస్టు సభ్యులు, వారి మద్దతుదారులూ అత్యధిక మెజారిటీతో గెలుచుకొన్నారు. ఆ తరువాత అక్కడ పంచాయతీకి జరిగిన ఎన్నికలలో కూడా, కాంగ్రెస్‌పార్టీ వారు ఎన్ని ఎత్తుగడలు వేసినా కమ్యూనిస్టు పార్టీ మద్దతుదారులే ఎన్నికైనారు. దీనితో కాంగ్రెస్‌పార్టీ అనుచరులకు కడుపుమంట పుట్టింది. గ్రామీణులపై కక్ష సాధించుకోవాలని ఎన్నో ప్రయత్నాలు చేశారు.

ఈనెల 6వ తేదీన, నల్లగొండజిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ జి. యాదిరెడ్డి, జిల్లాకాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ రాజకృష్ణారెడ్డి, మరికొంతమంది తోడూ, తమకిటుంటివీకులతో మూకలని కత్వులగ్రామం సందర్శించారు.

అప్పుడు గ్రామంలోని కాంగ్రెస్‌పార్టీ అనుయాయులు కొంతమంది తమ ప్రత్యర్థులపై తప్పుడు ఆరోపణలు చెప్పారు. వెంటనే జిల్లా పరిషత్ అధ్యక్షుడైన శ్రీ జి.యాదిరెడ్డి గ్రామ కమ్యూనిస్టు పార్టీ సభ్యులపై దూషణలు పూనుకున్నారు. 'ఇంకా మీరు పూర్తిగా నిజ పూనకు వచ్చి, బలప్రయోగానికి పూనుకోకపోతే కమ్యూనిస్టులకు ఎండుకు బుద్ధిచెప్పేటట్లు చేయలేదు' అని తన అనుయాయులను తరుముకున్నారు. తమ ప్రత్యర్థులపై బలప్రయోగానికి పూనుకోవలసిందిగా శ్రీ జి. ఎస్. రెడ్డి తన అనుయాయులకు పురమాయించారు. దానిపై ఈ మూకలు వింటున్నట్లు ఒకరైతు, కొంతమంది కమ్యూనిస్టులను కొట్టాడవలసిన పద్ధతి ఇదేనా అని శ్రీ రెడ్డిని ప్రశ్నించారు. గ్రామంలో ఉద్రేకాలను రెచ్చగొట్టడం తగునా అని ప్రశ్నించారు. దానికి శ్రీ రెడ్డి మండిపోయి ఆ రైతును తిట్టి తిట్టారు.

ఈ ఘటన అయిపోయిన వెంటనే శ్రీ రెడ్డి ఆయన అనుచరులూ గ్రామం నుండి వెళ్ళి చదూను పోలీస్-సబ్ ఇన్‌స్పెక్టరును తీసుకొచ్చారు. అతడా రాత్రి గ్రామంలోనే వున్నాడు. ఆ మరుసటిరోజు తెల్లవారు జామున, ఈనెల 7వ తేదీన జిల్లా పోలీసు సూపరింటెండెంటు నాయకత్వాన రిజర్వు పోలీసు దళ మొచ్చి గ్రామాన్ని చుట్టు ముట్టింది. గ్రామీణులను చాలామంది చుట్టుపక్కల వారిలో 12 మందిని ఎట్టి కారణము చూపకుండానే కస్టడీలో తీసుకొన్నారు.

అదే సమయంలో కాసనసభ్యుడు శ్రీ బి. నరసింహారెడ్డి పరిస్థితిని విచారించడంకోసం ఆ గ్రామానికి వెళ్లారు. గ్రామీణులపై ఈ అనుచిత చర్యకు కారణమేమిటని అడుగగా, రెండు, మూడు నెలలకాలం జరిగిన పాత కేసు సంబంధంలో తామీ చర్య తీసుకున్నామని డి. ఎస్. పి. చెప్పాడు. అయితే మరి మూడు నెలలకాలం జరిగిన దానికి ఇప్పుడీ తీవ్ర చర్య తమ కొంపలో పాల్పి పట్టిందా అని శ్రీ నరసింహారెడ్డి ప్రశ్నించగా, పోలీసు అధికారులు కొట్టారని డి. ఎస్. పి. చెప్పారు.

జిల్లాపరిషత్ అధ్యక్షుని ప్రోత్సాహంతో గ్రామంలోని అమాయకపు ప్రజలపై జరిగిన ఈ తర్వాత అనుచితమైన, నిర్హేతుకమైన చర్య. అరెస్టయిన 12 మందిని నల్లగొండకు తీసుకెళ్ళారు. పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ ఈ విషయమై తక్షణం విచారణ జరపాలి."

తూర్పు ఆఫ్రికాలో భారత కమిషనర్

న్యూఢిల్లీ, సెప్టెంబరు 9

ప్రస్తుతం వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వశాఖలో సంయుక్త కార్యదర్శిగా ఉంటున్న శ్రీ కె.ఆర్.ఆఫ్. ఖాన్నాను తూర్పు ఆఫ్రికాలో భారత ప్రభుత్వ కమిషనర్‌గా నియమించింది కేంద్రం. ఉపకులపతిగా కూడా ఆయన వ్యవహరిస్తారు.

అనేక సమస్యలపై రష్యా-భారత దేశాల ఏకీభావం:

నెహ్రూకువీడ్కోలిస్తూ క్రుశ్చేవ్ ప్రసంగం

మాస్కో, సెప్టెంబరు 10

"సోవియట్ యూనియన్, భారత దేశమూ శాంతిని కోరుకున్నవి. మన మిద్దరమూ నిర్మొగమాటంగా పరస్పర అభిప్రాయాలు పరస్పరం తెలియజేసుకొన్నప్పుడూ అనేక సమకాలిన సమస్యలపై మన ఆలోచనలు ఒకేవిధంగా వున్నవని తృప్తి వ్యక్తమయింది" అని సోవియట్ ప్రధాని క్రుశ్చేవ్ నిన్న మాస్కోనుండి బయలుదేరి వెడుతున్న భారత ప్రధాని నెహ్రూకు వీడ్కోలిస్తూ అన్నారు.

క్రుశ్చేవ్ విమానాశ్రయంలో ప్రసంగించారు. మాస్కోనుండి వెళ్ళుతున్న శ్రీ నెహ్రూకు వీడ్కోలివ్వడానికై నగర పౌరులు విమానాశ్రయానికి వెళ్ళే విధుల పొడుగునా నిలబడి జయ జయ ధ్వనులు చేశారు.

క్రుశ్చేవ్ తన ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు:

"ప్రధానీ, మీ మాస్కో సందర్శన పూర్తిఅయింది. మీరిక్కడ చాలా క్లాప్తిగా వున్నారు. మన ఉభయ దేశాల మధ్యగల సమస్యలన్నిటినీ మనం చర్చించలేకపోయాము.

అయితే సోవియట్ ప్రజలకు భారత ప్రజల పట్లగల ఆదరాభిమానాలు కూడా మీరిక్కడవున్న కొద్ది రోజుల్లోనే చూచివుంటారు.

శాంతి అణుయుద్ధాన్ని నివారించడానికి ఉభయ దేశాలు కృషి చేస్తున్నవి.

మీరు సోవియట్‌కు వచ్చినందువల్ల మన దేశాల మధ్య స్నేహసంబంధాలు వృద్ధిపరుల మయ్యాయి.

భారత మహా ప్రజలకు సోవియట్ ప్రజలు ప్రేమపూర్వక అభినందనాలను దయచేసి అందజేయండి.

నెహ్రూ సమాధానం

శ్రీ నెహ్రూ ఇలా సమాధానమిచ్చారు:

"సోవియట్ యూనియన్ ప్రజలు నాకిచ్చిన హృదయపూర్వక మయిన స్వాగతం నా పట్ల వారి అభిమానాన్నే కాక, యావద్భారత దేశంపట్ల వారి స్నేహభావానికి తార్కాణం.

మన ఉభయదేశాల మధ్య సుసంబంధాలు మునుముందుకూడ కొనసాగగలవనే నమ్మకం నాకుంది.

క్రుశ్చేవ్‌తో నేను జరిపిన సంభాషణలు నాకు స్వయంగా ఉపయోగకరంగా వుండడమేకాక, కొన్ని ముఖ్యమైన అంతర్జాతీయ సమస్యల పరిష్కారానికి కూడ తోడ్పడగలవనటంలో సందేహం లేదు.

క్రుశ్చేవ్ భారతదేశాన్ని సందర్శిస్తానని నేను ఆశిస్తున్నాను. అక్కడ ఆయనకు హృదయపూర్వకమయిన స్వాగతం లభించగలదు.

సల్కారు పేటలో భూస్వామిగూండాలచే మానభంగం

పోలీసుల పరోక్ష ప్రోత్సాహం

నాగర్ కర్నూలు, సెప్టెంబరు 7

కు. శా. బూ. జ నాగర్ జిల్లా నాగర్ కర్నూలు తాలూకా కాశుల్కుడు పేటగ్రామములో పంచాయతీ ఎన్నికలకాలినుండి ఆ గ్రామ భూస్వామి నరసింహారెడ్డి కైతు సంఘ కార్యకర్తలపై కక్షతీర్చుకోవడానికి అహర్నిశలు పొటుపడుతూ వస్తున్నారు. ఈనెల 6వ గ్రామంలో ఎద్దయినా లేదిమాసి మాదిగ నాగయ్య భార్యను అత్యంతగా సుంజుకెళ్ళి మానభంగం చేశారు. ఇదేమి అన్యాయమని అడుగగా, 10 మంది గూండాలు లాఠీలతో వచ్చి ఆ నాగయ్య ఇంటిపైబడి అతనిని, అతని అన్నను విపరీతంగా కొట్టారు.

నాగయ్య అన్నబిడ్డయను పుళక్కు అనే గూండాలను బ్రతిమిలాడుతుండగా, ఆమెను తిట్టి లారీలో చంద్రయ్య అనే రాడీ కొట్టాడు. తలకు ప్రమాదకరమైన దెబ్బలుతగిలాయి. ఆమె చావుబ్రతుకులలోవుంది.

ఇటువంటివిలోబాలారిగాజయగుడూరి తున్నవి. దీనిపై గోపాల్ పేట సబ్ ఇన్‌స్పెక్టరు తూరం కక్షించి భూస్వాములకు వత్తాసు పలుకుతున్నాడు. ఇదేవిధంగా తాలూకావ్యాప్తంగా అభివృద్ధిరోధకులు పేద ప్రజలపై దాడి చేస్తున్నారు. పోలీసులు పరోక్షంగా వీరికి ప్రోత్సాహమిస్తున్నారు.

దాదాపు నెలరోజుల క్రితం రావి పాకుల గ్రామంలో యిదుకల పోతన్న భార్య చనిపోయింది. ఆ గ్రామ పోలీసు పటేల్ పోలీసు స్టేషన్‌కు రిపోర్టుచేశాడు నాగర్ కర్నూలు సబ్ ఇన్‌స్పెక్టరు యిదుకల పోతన్నను నాగర్ కర్నూలుకు పిలిపించుకొని రు. 120 లంచం తీసుకొని వదిలిపెట్టినట్లు తెలుస్తున్నది.

ఈవిధంగా పోలీసుల పాత్ర మరీ అతిమీరిపోతున్నది. వారి అక్రమాలపై పోలీసుసూపరింటెండెంటుకు, డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటుకు ఫిర్యాదులు పంపబడినాయి. విచారణ జరుగుతూవుంది. (వి. వి.)

ఆంధ్ర విశ్వవిద్యాలయ విద్యార్థి ఫెడరేషన్ కార్యవర్గ సమావేశం

వాల్తేరు, సెప్టెంబరు 6

ఆంధ్ర విశ్వవిద్యాలయ విద్యార్థి ఫెడరేషన్ కార్యవర్గం ఇటీవల శ్రీ కె. సుందరరావుగారి అధ్యక్షతను సమావేశమై యీ క్రింది తీర్మానాలు చేసింది.

విశ్వవిద్యాలయ విద్యార్థులకు జీవిత, సాంఘిక చైతన్యాన్ని పెంపొందించుటకై "విశ్వ సాహిత్య సమితి" ని ఏర్పాటుచేసి, ప్రతి నెల రెండు సమావేశములు నిర్వహించాలనీ, వివిధ అంశాలపై ప్రముఖులచే ఉపన్యాసాలు నిప్పించాలనీ తీర్మానించింది.

"విశ్వ సాహిత్య సమితి" నిర్మాణానికి శ్రీ కె. సుందరరావు, శ్రీ కె. మోహనరావు, శ్రీ కె. వెంకటేశ్వరరావుగార్లతో కార్యదర్శి సంఘాన్ని ఏర్పాటు చేసింది.

సెప్టెంబరు 15 నుండి సభ్యత్వ స్వీకారం మొదలుపెట్టి నిరినిగా సభ్యులను చేర్పించాలనీ, "యువజన పత్రిక"కు పలువురను చందాదారులుగా చేర్పించాలనీ తీర్మానించింది.

హిందూ, క్రైస్తవ మతాలను నిందించిందనే ఆరోపణపై నీతిశాస్త్రం అను తమిళ వారపత్రిక సంపాదకునికి మద్రాసు హైకోర్టు 200 రూపాయలు జరిమానా విధించింది.

హైవేస్ కార్మికుల అపరిష్కృత సమస్యలు

యూనియన్ ప్రధాన కార్యదర్శి ప్రకటన

హైద్రాబాద్, సెప్టెంబరు 6

హైవేస్ కార్మికుల వేతనాల పునర్నిర్ణయంపై ఆంధ్రప్రదేశ

భారతదేశంలో విధ్వంసక చర్యలకు పాకిస్తాన్ కుట్ర

పంజాబులో అరెస్టుచేయబడిన పాక్ గూఢచారి వెల్లడి

అమృతసర్, సెప్టెంబరు 9

పంజాబులోని రాజకీయ పరిస్థితులను అవకాశంగా తీసుకొని వంతెనలు, రైలుమార్గాలు, భవనాలు విధ్వంసం చేయడానికి పాకిస్తాన్ గూఢచారుల ముఠా ఒకటి పథకం వేసినట్లు నేడిక్కడ పట్టుబడిన ఒక పాకిస్తాన్ గూఢచారి వెల్లడించాడు.

ఫాజిల్కా సరిహద్దు ప్రాంతంలో పోలీసులు అరెస్టు చేసిన ఈ పాకిస్తాన్ జాతీయుని పేరు ఆలీ అహమ్మద్. భారతీయ పోలీసులు ఇతనిని నిలదీసిన పిమ్మట తానుసరిహద్దుదాటిపంజాబ్‌లో ప్రవేశించడానికి పాకిస్తాన్ పోలీసులు సహాయపడ్డారని ఇతడు తెలియజేశాడు.

సరిహద్దులో నున్న ముళ్ళకంచెను కాటుకొండగా ఆలీ అహమ్మద్ నేలమీద పడిపోయాడు. దానితో అతనిబద్దలున్న ప్రేలుడు సామగ్రి పెట్టె విడిపోయి అవన్నీ బైటపడిపోయాయి.

సరిహద్దునుండి రావడంలోతనను ఒక పాము కరచిందని ఆలీఅహమ్మద్ పోలీసులకు చెప్పాడు. వెంటనే అతనిని అస్పత్రికి తీసుకొని వెళ్ళారు. డాక్టర్లు పరీక్షించిన మీదట అతడు బాగానే వున్నాడని తేలింది.

ఆలీఅహమ్మద్‌ను నేడు మేజస్ట్రేట్ కోర్టు ఎదుట హాజరుపరచగా అతనిని నిర్బంధంలో ఉంచుతూ ఉత్తర్వు జేశారు.

రష్యా జవాబుపై కెన్నెడీ, మాక్మిలన్ల సంయుక్త ప్రకటన

లండన్, సెప్టెంబరు 9

"వాతావరణంలో అణుబాంబుల పరీక్షలు నిలుపుదల చేయాలని సెప్టెంబరు 8వ తేదీ చేసిన ప్రతిపాదనను సోవియట్ యూనియన్, అంగీకరించనందుకు ప్రధాని మాక్మిలన్ అధ్యక్షుడు కెన్నెడీ చాలా విచారపడుతున్నారు" అని నేడొక సంయుక్త ప్రకటన వెలువడింది.

అమెరికాన్ బ్రిటన్ల ప్రతిపాదనను నిరాకరిస్తూ కృశ్చేవ్ పంపిన లేఖకు మాక్మిలన్, కెన్నెడీలు కలిసి సమాధానం పంపనున్నారట.

బ్రిటన్ విచారం

లండన్, సెప్టెంబరు 9

ఆంగ్లో - అమెరికన్ ప్రతిపాదనను సోవియట్ యూనియన్ నిరాకరించినందుకు బ్రిటన్ ప్రభుత్వం చాలా విచారిస్తున్నదని బ్రిటన్ విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు ఇవాళ చెప్పారు.

"జవహర్‌లాల్ నెహ్రూ శిఖరం"

లండన్, సెప్టెంబరు 9

"భారత రిపబ్లిక్‌నుండి గౌరవనీయుడైన అతిథి" వచ్చిన సందర్భంలో ఆయనను సత్కరించడంకోసం టిబెట్ సరిహద్దు ప్రాంతంలో 6,978 మీటర్లు (28,260 అడుగులు) ఎత్తున్న ఒక పర్వతాగ్రానికి జార్జియన్ పర్వతారోహకులు 'జవహర్‌లాల్ నెహ్రూ శిఖరం' అని పేరుపెట్టారని "టాస్" ప్రకటించింది.

పంజాబ్ పరిస్థితిపై పాక్ పత్రికల నిషా!

అమృతసర్, సెప్టెంబరు 9

"అమృతసర్‌లో నీళ్ళకుల స్వతంత్ర ప్రభుత్వం", "స్వర్ణ దేవాలయంలో సాయుధ ఆశ్రయిస్వాం" మొదలైన శీర్షికలతో పాకిస్తాన్ పత్రికలు పంజాబ్ పరిస్థితిపై పతాక శీర్షికలుపెట్టి హడావుడి చేస్తున్నాయి. తారాసింగ్ జాబ్రులతోసహా మొదటి పేజీలో వార్తలు ప్రముఖంగా ప్రచురిస్తున్నాయి. రావల్పిండి, లాయల్పూర్ మొదలైన ఖబుదూర ప్రాంతాలనుండి పైత్రతిరోజూ రాత్రి ఆకాశవీక్షణ కార్యాలయానికి వార్తలకోసం టెలిఫోన్ మీద టెలిఫోన్ కబుర్లు వస్తున్నాయి.

కుల, మతతత్వాల నిర్మూలనకు కృషి

పార్టీల ప్రవర్తనా నియమావళి రూపొందించాలని జాతీయ సమైక్యతా సంఘ నిర్ణయం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 9

లౌకిక రాజ్యాంగ విధానంమీద నమ్మకంగల రాజకీయపార్టీలన్నిటికీ ఒక సమష్టి ప్రవర్తనా నియమావళిని రూపొందించాలన్న ప్రతిపాదనను నేడిక్కడజరిగిన అఖిలపక్ష జాతీయసమైక్యతా సంఘ సమావేశంలో అంగీకరించారు.

సమావేశానికి హాజరైనవారిలో కమ్యూనిస్టు పార్టీ నాయకుడు డాక్టర్ జడ్.ఎ. అహమ్మద్, ప్రొ. పార్టీ అధ్యక్షుడు శ్రీ ఆశోక్ మెహతా, శ్రీ ఫ్రాంక్ ఆంథోనీ మొదలైనవారున్నారు. సమావేశం మూడు గంటలసేపు జరిగింది.

కుల మత తత్వాన్ని, ఒంటెత్తుపోకడలను జాతీయ ప్రాతిపదికపైన, పార్టీయేతర ప్రాతిపదికపైన ప్రతిఘటించి పోరాడాలనీ, పార్టీలప్రవర్తనానియమావళిలో ఇది ఒక అంశం కావాలనీ నిర్ణయించారు

ప్రాంతీయ, కుల, మతతత్వాలు, భాషా తత్వం, అంతరరాష్ట్రీయ, ప్రాంతీయ వివాదాలను పార్టీ రాజకీయాలకు దూరంగా ఉంచాలనీ, ఈ వివాదాలను పార్టీప్రయోజనాలకోసం ఉపయోగించుకోవడాన్ని ఎంతమాత్రం సహించేదీ లేదని సమావేశంవారు అభిప్రాయపడ్డారని తెలుస్తుంది.

కులం, జాతి, మతం, భాషలపేరిట నిచ్చిన కార్యక్రమాలు పాటించకుండా, పార్లమెంటులో ప్రజాప్రాతినిధ్యచట్టానికి, శిక్షాస్మృతికి ఆమోదించబడిన సవరణలను సమావేశంవారు బలపరిచారు.

అఖిలభారత ప్రభుత్వోద్యోగశాఖలను విస్తరింపజేయడానికీ, పటిష్టం చేయడానికి తీసుకున్న చర్యలపట్ల హర్షం వెలిబుచ్చారు.

ఈ జాతీయ సమైక్యతాసంఘం ఏర్పడ్డాక పనిచేయడం ప్రారంభించినప్పటినుండీ, కేంద్రప్రభుత్వ ముఖ్యమంత్రులు ఈ సమస్యపట్ల శ్రద్ధవహించడం మొదలుపెట్టినప్పటినుండీ, వాతావరణంలో మార్పు వచ్చిందనీ, సత్ఫలితాలు కలిగాయనీ సమావేశంవారు అభిప్రాయపడ్డారు. అయితే జాతీయ సమైక్యత కృషి అటు అధికార స్థాయిలోనూ, ఇటుఅనధికార స్థాయిలోనూ సూడా సాగించాలని ఉద్ఘాటించారు.

సెప్టెంబరు 28, 29 తేదీలలో ప్రభుత్వ పనుపున జరుగనున్న అఖిలపార్టీ మహాసభకు ముందుగా ఈ సంఘం తిరిగి సమావేశమవుతుంది. ఈ అఖిలపార్టీ మహాసభలో ప్రధాని నెహ్రూ ప్రసంగిస్తారు.

జెనీవాకు థామస్ పయనం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 9

కేంద్ర ఆహారశాఖ ఉపమంత్రి శ్రీ ఎ. ఎమ్. థామస్ బిరాపు పంచదార మహాసభకు హాజరయ్యే నిమిత్తం జెనీవాకు బయలుదేరి వెళ్ళారు. సెప్టెంబరు 13న ఈ సభ ప్రారంభమవుతుంది.

తారాసింగ్, సూర్యదేవుల ఆరోగ్య స్థితి

అమృతసర్, సెప్టెంబరు 9

"మాస్టర్ తారాసింగ్ నిరాహార దీక్ష ప్రారంభించి నేటికి 26 రోజులు అవుతూంది. ఆయన పరిస్థితి తీవ్రాందోళనకరదశలో ప్రవేశించింది" అని నేడు వైద్యుల ప్రకటనలో తెలియజేశారు. ఆయన శారీరకలక్షణాలు చల్లగా ఉంటున్నాయి. ఈ చల్లదనం క్రమంగా పైకి వ్యాపిస్తూంది.

మాస్టర్ తారాసింగ్‌కు పోటీగా ఆదే రోజున నిరాహారదీక్ష ప్రారంభించిన సూర్యదేవ్ పరిస్థితి చాలా తీవ్రస్థితిలోకి వచ్చిందని వైద్యుల ప్రకటనలో నేడు తెలియజేశారు. గుండెలో నొప్పి ప్రారంభమైందనీ, ఊపిరితిత్తుల్లో శ్లేష్మం చేరిందనీ ప్రకటించారు.

తారాసింగ్ విషయమై కృష్ణాజిల్లా ప్ర. సో. పార్టీ కార్యదర్శి విజ్ఞప్తి

విజయవాడ, సెప్టెంబరు 9

పంజాబీసుబా నిర్మాణాన్ని అంగీకరించి శ్రీ తారాసింగ్ ప్రాణాలను కాపాడాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ కృష్ణాజిల్లా ప్రజా సోషలిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ తుమని శోభనేశ్వరరావుగారు నేడొక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

శ్రీ శాస్త్రితో పాటియాలా మహారాజు మంతనాలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 9

పాటియాలా మహారాజు, శ్రీ మాలిచంద్రదర్శనార్థం నేడు కేంద్ర హోంశాఖా మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రితో పంజాబీసుబా గురించి 75 నిమిషాలసేపు సంభాషణలు జరిపారు.

శ్రీ తారాసింగ్ వైద్య పరీక్షకు ప్రభుత్వ డాక్టర్లు

చండీఘర్, సెప్టెంబరు 9

శ్రీ తారాసింగ్ వైద్య పరీక్షకు ప్రభుత్వ డాక్టర్లను పంపవలసిందిగా అకాలీదళం కోరిన కోర్కెను పంజాబు ప్రభుత్వం అంగీకరించింది.

అవసరమైతే ఆస్పత్రి సౌకర్యాలతోసహా ప్రభుత్వ డాక్టర్లను పంపి మాస్టర్ తారాసింగ్‌కు వైద్యసహాయం యివ్వవలసిందిగా అమృతసర్ డిప్యూటీ కమిషనర్‌కు తాము తీర్తువులు పంపినట్లు ప్రభుత్వం అకాలీదళానికి తెలియజేసింది.

రాజకీయ కారణాలవల్ల శ్రీ తారాసింగ్‌ను పరీక్షించడానికి ప్రభుత్వం సహకరించదేలేదన్న అకాలీదళం ఆరోపణను ప్రభుత్వం నిరాకరించింది.

పరిష్కారానికి తుది షరతు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 9

పంజాబీసుబా సమస్యకు భాషా రాష్ట్ర సూత్రాన్ని ఎందుకు అన్వయించకూడదో ఒక ఉన్నతాధికార కమిషన్ పరిశీలనకు ప్రభుత్వం పంపాలనీ, ఆ విధంగా చేసినప్పుడే తాను నిరాహారదీక్షను విరమిస్తాననీ మాస్టర్ తారాసింగ్ తన తుది మరణంగా చెప్పినట్లు అకాలీదళ ప్రతినిధి శ్రీ సుదుజాసింగ్ నేడిక్కడ ప్రకటించారు.

శ్రీ సుదుజాసింగ్ తరఫున శ్రీ బెనర్జీ ఈ ప్రకటనను విడుదల చేశారు. ప్రకటన ఈ విధంగా ఉంది.

"పాటియాలా మహారాజుగాని, యితర మధ్యవర్తులుగాని ఎటువంటి ప్రతులలోనూ ఉండటానికి వీలులేకుండా నేను ఒకవిషయం స్పష్టంచేస్తున్నాను. పంజాబీసుబా సమస్యకు భాషారాష్ట్ర సూత్రం ఎందుకు అన్వయించకూడదో పరిశీలించడానికి ఒక ఉన్నతాధికార విచారణ కమిషన్‌ను నియమించాలి. అప్పుడు మాత్రమే మాస్టర్ తారాసింగ్ తన నిరాహారదీక్ష విరమిస్తాడు. మాస్టర్ తారాసింగ్ రాజీ పరిష్కారానికి సంసిద్ధంగా ఉన్నాడు. ప్రభుత్వమే చొరవతీసుకోవాలి."

కాంగ్రెసు కార్యవర్గ సమావేశాలు

పంజాబ్ పరిస్థితిపై చర్చ సంభవమట

న్యూఢిల్లీ, సెప్టెంబరు 9

సెప్టెంబరు 18న ఇక్కడ సమావేశమయ్యే కాంగ్రెసు కార్యవర్గం మాస్టర్ తారాసింగ్ ఉపవాస దీక్ష వల్ల పంజాబ్‌లో ఉత్పన్నమైన పరిస్థితిని చర్చించగలదని తెలుస్తున్నది.

తదితరవిషయాలపై విశేషరూపలు ప్రస్తావించగా, అధిష్టానవర్గం ప్రతినిధి కార్యవర్గ సమావేశ మయ్యేనాటికి పంజాబు పరిస్థితి మరింత మెరుగుపడవచ్చునన్న భావం వ్యక్తమవుతున్నది.

పౌరసత్వ హక్కుల కోసం సత్యాగ్రహం

144 వ సెక్షన్ ఉల్లంఘించి పంజాబులో మరి ఆరుగురు కమ్యూనిస్టుల అరెస్టు

జలంధర్, సెప్టెంబరు 9

పంజాబులో పౌరసత్వ హక్కులను పునరుద్ధరించాలనీ, నిషేధాజ్ఞల నుపసంహరించాలనీ కోరుతూ కమ్యూనిస్టుపార్టీ ప్రారంభించిన సత్యాగ్రహం నేడుకూడా కొనసాగింది

శ్రీ జోగేంద్రసింగ్ నాయకత్వాన ఆర్గురు కమ్యూనిస్టు పార్టీ సభ్యులు నేడు పై నిబంధనలు యిస్తూ సభలు, సమావేశాలుపెడుతున్న నిషేధాజ్ఞలను ఉల్లంఘించి వూరేగింపు జరిపారు. 144 వ సెక్షన్‌క్రింద వీరిని పోలీసులు అరెస్టు చేశారు.

పోలీసులు నేడు అవామీ ముద్రణాలయాన్ని సోదాచేసి మేనేజరు మాస్టర్ ఈశ్వర్ సింగ్‌ను క్రిమినల్ లా సవరణ చట్టం 6వ సెక్షన్‌క్రింద అరెస్టు చేశారు.

కపుర్తలాకు సమీపంలో ఖైరా అనే గ్రామంలో శ్రీ జస్‌జీత్ సింగ్‌ను, మరి ముగ్గురు కమ్యూనిస్టుపార్టీ సభ్యులను అరెస్టుచేసినట్లు ఇక్కడ పార్టీ ప్రధాన కార్యాలయానికి వర్తమానం అందింది.

నర్మదానది పొంగు

భోపాల్, సెప్టెంబరు 9

మధ్యభారతంలోనుండి ప్రవహించే నర్మదానది విపరీతంగా పొంగింది. పట్టణంలోని పల్లపుప్రాంతాలలోని 700 యిళ్ళు నీట మునిగాయి.

క్యూబా కొనుగోలు ప్రతినిధివర్గం

కలకత్తా, సెప్టెంబరు 9

పంచదారపోని కట్టలు కట్టడంలోసంతమ చేశానికి ఒక కోటిన్నర డాలర్లు విలువచేసే బిడి కోట్ల జనపనార గోనె సంచుల అవసరమని క్యూబా కొనుగోలు ప్రతినిధివర్గ నాయకుడు ఫాస్టో సాంటోస్ రిమోస్ నేడిక్కడ చెప్పాడు.

ఈ గోనెసంచులకొరకు ఇంకా రెండుకోట్ల గజాల జనపట్టాను కొంటామనీ, దీని ఖరీదు సుమారు 20 లక్షల డాలర్లు వుంటుందనీ అన్నాడు. ఈ జనపట్టాలతో క్యూబా బియ్యాన్నీ, చిక్కుళ్ళనూ నింపడానికి సంచులుగా ఉపయోగిస్తామన్నారు.

తమ దేశంలో వ్యవసాయోత్పత్తులు పెరుగుతూండడంవల్ల మున్ముందు యీ కొనుగోళ్ళు ఇంకా పెరగగలవన్నారు.

రష్యా రాయబార కార్యాలయానికి నిప్పంటింపు

అమెరికాలో దురాగతం

వాషింగ్టన్, సెప్టెంబరు 10

వాషింగ్టన్‌లోని సోవియట్ రాయబార కార్యాలయానికి ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు అంటించడానికి ప్రయత్నించారని రాయబార కార్యాలయ అధికారి గతరాత్రి ప్రకటించారు ఆ సమయంలో కార్యాలయంలోని సిబ్బంది వెంటనే ఆనిప్పును ఆర్పివేశారని చెప్పారు.

"ఈ ఘోర దురంతాన్ని" సోవియట్ రాయబారకార్యాలయం అమెరికా విదేశాంగశాఖకు తన తీవ్ర నిరసనను తెలియజేసింది.

నూతక్కిలో త్యాగరాజ జయంతి

నూతక్కి, సెప్టెంబరు 10

గుంటూరుజిల్లా నూతక్కి గ్రామంలో శ్రీ త్యాగరాజస్వామి జయంతి కల్యాణ వాద్యబృందం ఆధ్వర్యాన ఇటీవల జరిగింది. ఆదివారం సాయంత్రం 2 గంటలకు శ్రీ త్యాగరాజస్వామి వారి జీవిత చరిత్రను గురించి పలువురు వుపన్యసించారు. సాయంత్రం 4 గంటలకు తిరువళ్ళూరు సుబ్రహ్మణ్యం బృందముచారిచే నాదస్వర కచేరి జరుపబడింది.

సంగీత విద్వాన్ టి. ఆర్. సుబ్రహ్మణ్యంగారిచే సంగీత కచేరి జరుపబడింది. శ్రీ మాచిరిట్ల కోటేశ్వరరావు భాగవతాన హరికథ చెప్పారు. శ్రీ అద్దేపల్లి వెంకటేశ్వామిగారి అభినందనలతో సభ ముగిసింది.

జనరల్ డీగోల్ పై హత్యాప్రయత్నం

కొద్దిలో ప్రమాదం తప్పిన వైనం

పారిస్, సెప్టెంబరు 9

ఫ్రాన్సు అధ్యక్షుడు డీగోల్‌ను హత్య చేయడానికి ఎవరో గుర్తు తెలియని దౌర్జన్యకారులు చేసిన ప్రయత్నం నుండి ఆయన బ్రతికి బయటపడ్డారని అధ్యక్ష కార్యాలయం నేడు ప్రకటించింది.

ఈ ప్రయత్నం గతరాత్రి డీగోల్ పారిస్‌నుండి బయలుదేరి గ్రామీణ ప్రాంతంలోవున్న తన స్వగృహానికి కారులో వెళుతూండగా రోడ్డుమీద జరిగింది. ఆయన కాన్ క్రింద పేలుడు కోసం సుమారు కిలోగ్రాంల ప్లాస్టిక్ బాంబును ఎవరో వుంచారు.

రోడ్డుమీద డీగోల్ కారు చాలా వేగంతో పోతూండగా యీ బాంబు పేలింది; ఆకాశ హెడ్‌లైట్లలో ఒకటి నాశనమయిందేగాని ఆ బాంబులోని ప్రధానభాగం పేలకపోవడంవల్ల కారు అంతా నాశనంకాలేదు.

డీగోల్ కారుపోయే మార్గంలో రోడ్డుమీద పెట్రోలు పోసివుంచారు. డీగోల్ కారుదగ్గరకు కారడంచూచి నిప్పంటించారు. ఉద్దేశ్యపూర్వకంగా వేసిన ఆ మంటలగుండా డీగోల్ కారు దూసుకుపోయింది. కారు మాత్రం కొద్దిగా కాలింది.

ఫ్రాన్సులోమితవాద దౌర్జన్యకారులు ఉపయోగించే ఆయుధాలలో యీ ప్లాస్టిక్ బాంబు వారికి చాలా ఇష్టమైన ఆయుధం. ఈప్రయత్నంలో సంబంధమున్న ఒక వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారని వార్తలు వచ్చాయి.

ఈ సంఘటన జరిగిన కొద్ది క్షణాలలోనే ఆ అరెస్టు జరిగింది. ఈ అనుమానస్తుణ్ణి రహదార్లపై కాపలాకాస్తున్న పోలీసు ఒకడు అరెస్టు చేశాడని తెలుస్తున్నది.

అధ్యక్షుడు డీగోల్ తన స్వగృహానికి అనుకున్న సమయానికే సురక్షితంగా చేరుకొన్నారు.

అధ్యక్ష కార్యాలయానికి డీగోల్ స్వయంగా టెలిఫోన్ చేసి యీవార్తను అందజేశారు. అయితే నేటివరకు ప్రకటించకుండా చెప్పారు.

పోలీసులు, రక్షణశాఖాధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

అరెస్టు చేశారు.

ఇటీవల అధ్యక్షుడు డీగాల్ హత్యకు ఈ ముఠాకు సంబంధమున్నదని పోలీసులు అనుమానం తీసినట్లు తెలుస్తున్నది.

నెహ్రూ - కృశ్చేవ్ చర్చల ఫలితంగా పశ్చిమదేశాలతో సంభాషణలకు ప్రాతిపదిక

భారత, రష్యా ప్రధానుల సంప్రతింపులపై మాస్కోలో అభిజ్ఞవర్గాల అభిప్రాయాలు

మాస్కో, సెప్టెంబరు 9

ప్రధాని కృశ్చేవ్ తదితర సోవియట్ నాయకులతో జరిపిన సుదీర్ఘ సంభాషణల ఫలితంగా పశ్చిమరాజ్యాల నాయకులతో సంప్రతింపులు సాగించడానికి ప్రాతిపదిక ఏర్పడిందనే భారత ప్రధాని నెహ్రూ భావిస్తున్నారని తెలిసింది.

ప్రధాని కృశ్చేవ్ చేసిన బహిరంగ ప్రకటనలలో నేగాక ప్రధాని నెహ్రూతో జరిపిన సంభాషణలలో కూడా అంతర్జాతీయ సమస్యలనుశాంతియుతంగానే పరిష్కరించుకోవచ్చునన్న తన ఆశలను పునరుద్ఘాటించారు. అయితే సోవియట్ ప్రభుత్వం భవిష్యత్తులో అనుసరించబోయే విధానాన్ని అంతర్జాతీయపరిణామాలు తీరుమాత్రమే నిర్ణయించగలదని ఇక్కడ భావిస్తున్నారు.

బలాన్ని ఇంకా పెంచుకోవాలనీ, పశ్చిమరాజ్యాల అదరింపులకు, బెదరింపులకు తొణకకూడదనే కృత నిశ్చయమే ఇక్కడ స్పష్టమవుతున్నది.

సంపూర్ణ నిరాయుధీకరణను పశ్చిమదేశాలుకోరడంలేదని కృశ్చేవ్ పూర్తిగా నమ్ముతున్నందు వల్లనే అణ్వస్త్ర పాటుకపరీక్షలను తిరిగి సాగించడం, సైనికంగా సర్వసమాయత్తం అవడం సంభవిస్తున్నది.

ఈ పరిస్థితులలో ప్రధాని నెహ్రూతో జరిపిన చర్చలు లాభదాయకంగానే వున్నాయి.

పశ్చిమదేశాల నాయకులతో సంప్రతింపులుసాగించాలని ప్రధాని కృశ్చేవ్ హృదయపూర్వకంగానే కోరుతున్నట్లు ప్రధాని నెహ్రూ అర్థంచేసుకున్నారని ఇక్కడఅభిజ్ఞవర్గాలవారు చెబుతున్నారు ఇక ప్రధాని నెహ్రూతో జరిపిన సంప్రతింపుల పర్యవసానంగానే ప్రపంచ ఉద్రిక్తతలను సడలించడానికి దోహదం చేసేందుకు అనువైన వాతావరణాన్ని సృష్టించడంకోసం పశ్చిమ రాజ్యాలవారితో సంబంధాలు పెట్టుకుంటారని తలుస్తున్నారు.

పశ్చిమదేశాలలో ప్రధాని నెహ్రూ లండన్, వాషింగ్టన్‌లు పేరుకున్నారు' అక్కడ ప్రధాని మాక్మిలన్‌తోను, అధ్యక్షుడు కెన్నెడీతోను చర్చలు సాగిస్తారు.

అణ్వస్త్ర పరీక్షల కొనసాగింపు

తాను ఆరంభించిన అణ్వాయుధ పరుగ్య పరిష్కారం కాగలదనే ఆశను వెలిబుచ్చారు.

ప్రధానంగా కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికను చర్చించడానికే కార్యవర్గ సమావేశం ఏర్పాటైంది. ఈ ఎన్నికల ప్రణాళికను ముదురైలో జరగబోయే ఎ. ఐ. సి. సి. సమావేశం అంతిమంగా ఆమోదిస్తుంది.

పారిస్‌లో 630 ఆల్జీరియన్ల అరెస్టు

పారిస్, సెప్టెంబరు 9

పారిస్‌లోను నగర శివారుల్లోను 630 మంది ఆల్జీరియన్లను పోలీసులు గత రాత్రి అరెస్టుచేసి వారిని విశ్వాసిస్తే కోటకు తీసుకొని వెళ్ళారు. వారిని అక్కడ పోలీసు అధికారులు ప్రశ్నిస్తారట.

ఫ్రాన్స్‌లో నిరుద్యోగులుగా వున్న ఆల్జీరియా ముస్లిములందరినీ ఫ్రెంచి ప్రభుత్వం అనుమానిస్తున్నది. అవసరమైతే వీరందరినీ ఆల్జీరియాకు పంపించి వేస్తారట.

ఫ్రెంచి సేనానుల అరెస్టు

పారిస్, సెప్టెంబరు 9

ఫ్రెంచి అభివృద్ధి నిరోధక రహస్య ముఠా ముఖ్యనాయకులైన ఫ్రెంచి సేనానులు జనరల్ డిజెలాన్, జనరల్ పాల్ పాసూను నేడు పోలీసులు అరెస్టు చేశారు.

నూతక్కిలో త్యాగరాజ జయంతి

నూతక్కి, సెప్టెంబరు 10

గుంటూరుజిల్లా నూతక్కి గ్రామంలో శ్రీ త్యాగరాజస్వామి జయంతి కల్యాణ వాద్యబృందం ఆధ్వర్యాన ఇటీవల జరిగింది. ఆదివారం సాయంత్రం 2 గంటలకు శ్రీ త్యాగరాజస్వామి వారి జీవిత చరిత్రను గురించి పలువురు వుపన్యసించారు. సాయంత్రం 4 గంటలకు తిరువళ్ళూరు సుబ్రహ్మణ్యం బృందముచారిచే నాదస్వర కచేరి జరుపబడింది.

సంగీత విద్వాన్ టి. ఆర్. సుబ్రహ్మణ్యంగారిచే సంగీత కచేరి జరుపబడింది. శ్రీ మాచిరిట్ల కోటేశ్వరరావు భాగవతాన హరికథ చెప్పారు. శ్రీ అద్దేపల్లి వెంకటేశ్వామిగారి అభినందనలతో సభ ముగిసింది.



బాప్టిస్టుపాలెం, పెజ్జోని పేటలలోని వారికి యిళ్ల స్థలాలు

విజయవాడ, సెప్టెంబరు 9

విజయవాడలోని బాప్టిస్టుపాలెం, పెజ్జోని పేటలలో పోరంబోకు భూములలో నివసిస్తున్న సుమారు వందకుపైగా కుటుంబాల వారికి జిల్లా కలెక్టరు శ్రీ రాం. కె. పేపాగారు ఈ రోజు సాయంత్రం ఆ భూములకు పట్టా లిచ్చారు.

ఈ సందర్భంలో జరిగిన సభకు శ్రీ రాం. కె. పేపాగారధ్యక్షతవహించారు.

శ్రీ అప్పిరట్ల తోషఫ్ గారు స్వాగతం చెప్పారు.

కాసనపుత్యేలు శ్రీ పేట బాపయ్యగారు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

ఈ పేటలలో నివసిస్తున్న వారి ఇళ్ళ స్థలాలకు పట్టా లిచ్చేవరకు వచ్చే 1986 సంవత్సరంలో ప్రభుత్వం మంజూరు చేసింది. అప్పటినుండీ ఈ కుటుంబాల కొరకు తలాక పంచగలాలు ఆక్రమించుకొని నివసిస్తున్నారు.

ఈ స్థలాలలో సంవత్సరానికి కొన్నింటికి రూపాయి చొప్పున, మరి కొన్నింటికి అర్ధరూపాయి చొప్పున డబ్బు కట్టించుకొన్నారు. 25 సంవత్సరాలనుండీ నివసిస్తున్నా పట్టాలు ఇవ్వకుండా ఏవో అడ్డంకులు చూపిస్తూ కాలయాపన చేశారు.

ఇదివరకు ఉన్న అడ్డంకులను తొలగిస్తూ ఉత్తరువులు వచ్చిన తరువాత నేడు ఆ కుటుంబాలవారికి పట్టాలు ఇచ్చారు. ఇంకా రెండు వందలకుపైగా కుటుంబాలకు ఇవ్వవలసివుంది. (వి.వి)

తృతీయ ప్రణాళికలో

రు. 1100 కోట్ల అదనపు పన్నులు

అత్యధికభాగం పరోక్ష పన్నులరూపంలో ప్రజాసామాన్యంమీదనే విధింపు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 9

తృతీయ ప్రణాళికా కాలంలో అదనంగా రు 1100 కోట్ల మేరకు పన్నులు విధిస్తారు. ఇంచుమించు అంతా పరోక్ష పన్నుల రూపంలో ప్రజాసామాన్యంమీదనే ఈ అదనపుభారం పడుతుంది.

కస్టమ్సు, కేంద్ర ఎక్సైజు సుంకాలు సమితి సమావేశంలో మాట్లాడుతూ ఆర్థికశాఖ ఉపమంత్రి శ్రీ ఆర్. భగత్ నేడు ఈ విషయాన్ని వెల్లడించారు.

ధనికులపై విధించే ప్రత్యక్ష పన్నులను హెచ్చించే అవకాశం చాలా స్వల్పమని శ్రీ భగత్ ఈ సందర్భంలో అన్నారు.

వర్తమాన ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్‌ను ప్రవేశపెడుతూ కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ దేశాయి పన్నులభారం ఒకనిమీదనే పడకుండా అందరిమీదా పడ్డాలని చెప్పారు.

ఈ భారాన్ని అనుసరించే కేంద్ర ఎక్సైజుశాఖ సుమారు 18 సరకులపై ఎక్సైజు పన్నులను కొత్తగా విధించింది. ఇందులో రకరకాల సరకులున్నాయి. ఇన్నిరకాల సరకులపై కొత్తగా ఎక్సైజు విధించడం వలన సరైన సర్దుబాటుకోసం తొలుత కొంత ఇబ్బంది ఏర్పడిందన్నారు. ఈ యిబ్బందులను యిప్పుడు చాలావరకు పరిష్కరించామని మంత్రి తెలియజేశారు.

కాంగ్రెసు కార్యవర్గ సమావేశాలు

పంజాబ్ పరిస్థితిపై చర్చ సంభవమట

న్యూఢిల్లీ, సెప్టెంబరు 9

సెప్టెంబరు 18న ఇక్కడ సమావేశమయ్యే కాంగ్రెసు కార్యవర్గం మాస్టర్ తారాసింగ్ ఉపవాస దీక్ష వల్ల పంజాబ్‌లో ఉత్పన్నమైన పరిస్థితిని చర్చించగలదని తెలుస్తున్నది.

తదితరవిషయాలపై విశేషరూపలు ప్రస్తావించగా, అధిష్టానవర్గం ప్రతినిధి కార్యవర్గ సమావేశ మయ్యేనాటికి పంజాబు పరిస్థితి మరింత మెరుగుపడవచ్చునన్న భావం వ్యక్తమవుతున్నది.

తదితరవిషయాలపై విశేషరూపలు ప్రస్తావించగా, అధిష్టానవర్గం ప్రతినిధి కార్యవర్గ సమావేశ మయ్యేనాటికి పంజాబు పరిస్థితి మరింత మెరుగుపడవచ్చునన్న భావం వ్యక్తమవుతున్నది.

ముఠాకార్మికుల కూలి

గుంటూరు, సెప్టెంబరు 10

గుంటూరులోని శ్రీ కొప్పురావూరి వెంకటేశ్వర్లు పొగాకు కంపెనీలో గత మార్చి 2వ తేదీనుండీ అమలు జరుపబడుతున్న 1/6వ కంటు హెచ్చు కూలిని యింతకాలమూ ముఠా కార్మికుల విషయంలో అమలు జరుపలేదు.

పెన్న గుంటూరు పట్టణ పొగాకు కార్మికుల యూనియన్ ప్రతినిధులూ, పైకంపెనీ యజమానులూ మధ్య జరిగిన సంప్రతింపుల ఫలితంగా, వెంటనే యీ హెచ్చు కూలికేసు పరిష్కరించేయడానికి యజమానులు అంగీకరించారు. (వి. వి.)

సంపాదకవర్గం: మోటూరు హనుమంతరావు (అధ్యక్షుడు), కాట్రగడ్డ రాజగోపాలరావు, ఏటుకూరు బలరామమూర్తి, విశాలాంధ్రవిజ్ఞానసమితి తరఫున ఎడిటర్, ప్రింటర్ అండ్ పబ్లిషర్ కాట్రగడ్డ రాజగోపాలరావు వ్యక్తంగ్ర అర్థ ప్రింటర్స్, విజయవాడ.